నవతెలంగాణ
మహబూబ్‌నగర్
గురువారం | సెప్టెంబర్ 28, 2023 | www.navatelangana.com

మద్దిమడుగు హుండీలెక్కింపు

నవ తెలంగాణ -పదర

పదర: మద్దిమడుగు శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి హుండీ లెక్కింపు బుధవారం నాడు ఈవో రంగాచారి, దేవాలయ చైర్మన్ ఉప్పునుంతల విష్ణుమూర్తి చారి, ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేశారు. 45 రోజులకు 11 లక్షల 1168 రూపాయలు వెండి 1 కేజీ534 గ్రాములు వచ్చినట్లు ఈవో రంగాచారి తెలిపారు. ఈ ఆదాయాన్ని గ్రామీణ వికాస్ బ్యాంకులో జమ చేశారు. ఈ సందర్భంగా ఈవో రంగాచారి మాట్లాడుతూ... ఈ పుణ్యక్షేత్రానికి భక్తులు రోజుకు రోజుకు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది,జైపాల్ రెడ్డి, గ్రామ సర్పంచి అంజమ్మ, డైరెక్టర్లు కృష్ణ, అంజిరెడ్డి, తిరుపతి నాయక్, అంజి, తిరుపతయ్య యాదవ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుందజేత

నవ తెలంగాణ- బాలానగర్



బాలానగర్ గ్రామంలోని డ్రైవర్ వెంకటయ్య కుమారుడు శ్రీశైలం వారి అత్తమ్మ కు 25 వేల ఎల్ఓసీని మాజీ మంత్రి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవతో వైస్ ఎంపీపీ వెంకటాచారి బుధవారం ఎల్ఓసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలనగర్ మండల పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు. మాజీ సర్పంచ్ సాటి శ్రీనివాస్ యాదవ్. ఏఎంసీ డైరెక్టర్ నరసింహులు బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రవికుమార్, మంగళ శివ రాజపురం నరసింహులు, ప్రేమ్ కుమార్ ,మంగలి సూరి , మద్ది యాదయ్య తదితరులు పాల్గొన్నారు

కల్వకుర్తిలో మారుతున్న రాజకీయ సమీకరణలు..!

- చర్చ నియాంశమైన కసిరెడ్డి పార్టీ మార్పు కథనాలు
- ఆయన వెంట నడిచేందుకు పలువురు ప్రజాప్రతినిధులు సిద్ధం





నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి నియోజకవర్గం లో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జైపాల్ యాదవ్ పేరు ప్రకటించిన తర్వాత నెల రోజుల పాటు స్తబ్దంగా ఉన్న రాజకీయాలు ఇటీవల ఒక్కసారిగా వేడెక్కాయి. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే వార్త కథనాలు నియోజకవర్గంలో చర్చానియంశం అయ్యాయి. ఎవరి నోట విన్న కసిరెడ్డి నారాయణరెడ్డి గురించే మాట్లాడుతున్నారు. ఆయన మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియోజవర్గంలో పలుమార్లు సర్వే చేయించగా కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రజా బలం దండిగా ఉన్నట్లు రిపోర్టు వచ్చినట్లు సమాచారం అందుకే ఆయనను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు పార్టీ అధిష్టానం నిర్ణయించు కున్నట్లు సమాచారం.

-కసిరెడ్డి వెంట నడిచేందుకు పలువురు ప్రజాప్రతినిధులు సిద్ధం..!

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఆయన వెంట వెళ్లేందుకు పలువురు ప్రజాప్రతినిధులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, నారాయణరెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీలో చేరడానికి నిర్ణయించుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆయనతోపాటు ఆమనగల్లు ఎంపీపీ అనిత విజయ్, కడ్తాల్ ఎంపీపీ కమ్లి మోత్యా నాయక్ నారాయణరెడ్డి వెంట నడిచేందుకు సిద్ధమయ్యారు. గత కొంతకాలంగా ఎమ్మెల్సీకి అనుకూలంగా ఉంటూ వస్తున్నారు. వారితోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు సైతం అధికార పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారం సాగుతుంది. మొత్తం మీద కల్వకుర్తి నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రం రెండు మూడు రోజుల్లో మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

-అయోమయంలో అధికార పార్టీ నేతలు

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వార్త కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో అధికార పార్టీ ముఖ్య నాయకులు అయోమయంలో పడ్డారు. నియోజకవర్గంలో అనుచర వర్గాన్ని కలిగి ఉన్న ఆయన పార్టీ వీడితే అధికార పార్టీకి నష్టం వాటినే అవకాశం ఉందన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికార పార్టీలో ఎవరు ఉంటారు ఎవరు పోతారు అనేది అంతు చిక్కడం లేదు..

కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత



నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలకేంద్రం లో అన్ని గ్రామ పంచాయతీలో గల లబ్ధిదారులకు గృహలక్ష్మీ ఉత్తర్వులు మరియు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పట్ల ప్రజలకు ఉపయోగపడే అన్ని రకాల హామీలు నెరవేరుస్తున్నాయని తెలియజేశారు. ఇకపై ఈ రెండు నెలలు పార్టీ కోసం పనిచేసి నన్ను గెలిపిస్తే మిగతా ఐదు సంవత్సరాలు మీకోసం పనిచేస్తానని భరోసాన్నిచ్చారు. మీమీ పిల్లల భవిష్యత్తు కోసం బి ఆర్ ఎస్ కే ఓటేయాలి అన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల రమేష్ నగర్, జడ్పిటిసి మోహన్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు బచ్చిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమగళ్ళ నరసింహులు, మండల అధికారులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

జీపీ కార్మికులను మోసం చేసిన ప్రభుత్వం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన మాట తప్పి ప్రభుత్వం మోసం చేసిందని జేఏసీ జిల్లా కన్వీనర్ నల్లవెల్లి కురుమూర్తి ఆరోపించారు. బుధవారం రోజు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా కన్వీనర్ నల్లవెల్లి కురుమూర్తి, జేఏసీ కార్యదర్శి సాంబశివుడు, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు వెంకటేష్,జిల్లా అధ్యక్షులు దేవదానం, సిఐటియు నాయకులు ఎం వెంకటేష్ గౌడ్ ,రాజ్ కుమార్లు మాట్లాడుతూ గత 34 రోజులుగా సమ్మె చేసిన గ్రామపంచాయతీ కార్మికులకు అన్ని డిమాండ్లు పరిష్కారం చేస్తామని హామీలు ఇచ్చిన ప్రభుత్వం, ఆ శాఖ మంత్రి దయాకర్ రావు అమలు చేయలేదన్నారు. అంత్యక్రియలకు 10,000 ,జీవిత బీమా 5 లక్షల ప్రకటించి, మిగతా డిమాండ్లన్నిటిని పరిష్కరించకుండా కార్మికులను మోసం చేశారని ,ప్రభుత్వ యొక్క మోసాన్ని గుర్తించిన కార్మికులు తిరిగి సమ్మె చేయనున్నారని వారు తెలిపారు. ప్రభుత్వమే మాటతప్పి వ్య వహరిస్తుందని, కనీస వేతనాలు 26,000 చెల్లించాలని ,పర్మనెంట్ చేయాలని ,పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాడ్యుటీ పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని,8 గంటల పనిని అమలుపరచాలని, పని ఒత్తిడి ఆపాలని, కేటగిరీల వారిగా జీతాలు చెల్లించాలని, ఎంపీడబ్ల్యు విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరిస్తామని రాత పూర్వక ఒప్పందం చేసుకున్న ప్రభుత్వం, వారం రోజులు గడువూ అడిగి నెల రోజులు అవుతున్న ప్రభుత్వం పరిష్కరించకుండా కార్మికులను మోసం చేసిందని వారు ధ్వజమెత్తారు. అక్టోబర్ 5 న చలో హైదరాబాద్, సమ్మెలోకి వెళ్లాలని జేఏసీ నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఇందులో నారాయణ, నర్సింలు ,మైబు, కురుమన్న ,ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేయండి

- జోగులాంబ జోన్ డిఐజి ఎల్ ఎస్ చవాన్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బుధవారం అడ్డకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జోన్-7 లో గల 5 జిల్లాల ఎస్పీ లతో సరిహద్దు సమావేశం ఏర్పాటు చేసిన సమావేశంలో జోన్-7 జోగులాంబ డిఐజిఎల్.ఎస్ చౌహాన్ పాల్గొని ఎస్పీలకు దిశ నిర్దేశకం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే శాసనసభ ఎన్నికల దృష్ట్యా సరిహద్దు ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించి గట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశము, నిష్క్రమణ మార్గాలలో 24 గంటల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీ తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు., గంజాయి, ఇతర మాదకద్ర వ్యాపారాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. సరిహద్దు ప్రాంతాలకు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎలక్షన్ల సమయంలో మద్యం నగదు సరఫరా నియంత్రణ కొరకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు, సరిహద్దులలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయంతో సాఫీగా ఎన్నికలు సాగేలా పని విధానం ఉండాలన్నారు. సరిహద్దు జిల్లాల పోలీస్ అధికారులు రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్ కేసులు, (దొంగతనాలు) క్రైమ్ కి సంబంధించి కేసుల సమాచారాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకోవాలని తెలిపారు. అన్ని జిల్లాల అధికారులు కలిసి ప్రత్యేక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి సంబంధిత పోలీసు అధికారులు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి ఎస్పీ రక్షితా కె మూర్తి, మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ కె నరసింహ నాగర్ కర్నూల్ ఎస్పీ శ్రీ మనోహర్, నారాయణ్ పెట్ ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు, జోగులాంబ గద్వాల్ ఎస్పీ కె.సృజనా పాల్గొన్నారు.

హెచ్ఆర్‌హెచ్ కంపెనీకి వాసవి విద్యార్థులు ఎంపిక



మహబూబ్ నగర్ : బ్యూటీ పల్లి దగ్గర ఐటి టవర్ లో బుధవారం టస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ ఎంపికలు శ్రీ వాసవి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు అకాడమీకి డైరెక్టర్ రజినీకాంత్ తెలిపారు. మొత్తం మా కళాశాలకు చెందిన 40 మంది విద్యార్థులు పాల్గొనగా 13 మంది విద్యార్థులు కంపెనీకి ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య అభినందించారు.

మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

జడ్చర్ల : మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పర్మినెంట్ చేయకపోతే సమ్మె తప్పదు అని ఆకుల వెంకటేష్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) అన్నారు బుధవారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ఆఫీసు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ గారికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, జిల్లా యూనియన్ అధ్యక్షులు, కృష్ణ, ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందుకు ముఖ్యమంత్రి రాష్ట్రంలో కాంట్రాక్టుకార్మికులు అనే పదం లేకుండా చేస్తానని అప్పట్లో పనిచేస్తున్న కార్మికులందరినీ తెలంగాణ వచ్చిన తర్వాత పర్మినెంట్ చేస్తానని నేటికి 9 సంవత్సరాలైనా తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ కార్మికులను కానీ, రాష్ట్రంలో ఉన్నటువంటి కార్మికులను గాని, పర్మినెంట్ చెయ్యకపోవడం అన్యాయమన్నారు. ఈనెల 25 తారీకు రోజున రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పురపాలక శాఖ మంత్రి గారికి,ప్రిన్సిపల్ సెక్రెటరీ గారికి, సమ్మె నోటీసు కూడా ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వము కార్మికుల డిమాండ్లను పరిష్కరించని ఎడల, తదుపరి సమ్మె లోకి వెళ్తామని అన్నారు, అక్టోబర్ 03వ రోజున మున్సిపల్ కార్మికుల చలో ఇందిరాపార్క్ (హైదరాబాద్) కార్యక్రమానికి కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, శివ లీల, దేవమ్మ,అంజమ్మ, రసూల్ బి,యాదమ్మ,రమేష్, రాజు, పాండు శివకుమార్,అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మంత్రిది అభివృద్ధి మాటున అరాచక పాలన

- రాజకీయ పునర్వ్యవస్థీకరణ కోసమే ఐక్యం
- మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి మాటున అరాచక పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటిసారి పార్టీ కార్యాలయంలో వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు.. తెలంగాణ ఉద్యమం ఏ ఆశయం, ఏ లక్ష్యం కోసం రాష్ట్రం ఏర్పడిందో ఆ ఫలితాలు ప్రజలకు చేరడం లేదని, రాజకీయ పునవ్యవస్థీకరణ అవసరం అని ఆయన అన్నారు. టిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఉన్న అసైన్మెంట్ ఎండోమెంట్ వివిధ ప్రభుత్వ లెక్క భూములను ఆంధ్ర పాలకులకు అప్పజెప్పుతున్నారని వారు ఆరోపించారు. తెలంగాణ కోసం నీతి నిజాయితీగా రాష్ట్ర జేఏసీ ఎక్కడికి ఆదేశిస్తే అక్కడ వెళ్లి పనిచేశానని ఆయన తెలిపారు. బిజెపి పార్టీ అయినా టిఆర్ఎస్ పార్టీ అయినా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం లేదన్నారు. టిఆర్ఎస్ బిజెపి మైత్రి చూసి బిజెపి పార్టీని వీడానని ఆయన తెలిపారు. తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలు జరిగిన అన్యాయానికి చలచి పోయిన శ్రీమతి సోనియా గాంధీ అన్న మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిందని తెలిపారు. ఈ నియోజకవర్గంలో మంత్రి అరాచకాలకు ప్రజలు క్షణక్షణం భయపడుతూ బతుకుతున్నారని, స్వేచ్ఛగా జీవించే లేని పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిషేధ విప్లవం ఉందని అది కాంగ్రెస్‌కు ఓవెత్తున వస్తుందని తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు గెలుపు కోసం నా వంతుగా ఛాయాశక్తులుగా పనిచేస్తానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు జై మధుసూదన్ రెడ్డి కౌన్సిలర్ బురుజు సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ జిల్లా కార్యదర్శి సిరాజ్ కాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- మూడో రోజుకు చేరిన ఆశల సమ్మె
- సీఐటీయూ నాయకులు



మహబూబ్ నగర్‌లో..



జడ్చర్లలో..

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

హక్కుల కోసం సమ్మె చేస్తున్న ఆశ వర్కర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె 3వ రోజుకీ చేరిన సందర్భంగా టౌన్ కేంద్రంలో పిపి యూనిట్, రామయ్య బౌలి, పాత పాలమూరు, న్యూ మోతి నగర్ , పిహెచ్‌సిల ముందు నిరసన ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ టౌన్ కార్యదర్శి బి చంద్రకాంత్, సిఐటియు టౌన్ నాయకులు జి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతన చట్టాన్ని అమలు జరపాలని , పిఎఫ్ , ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లతో చాకిరీ ఎక్కువ వేతనం తక్కువగా ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం ఎట్టి చాకిరి చేయించుకుంటుందని ఆయన విమర్శించారు సమస్యను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమ్మెను విచ్చినం చేయుటకు ప్రయత్నిస్తుందన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా స్పందించకపోతే డిమాండ్లు సాధించేవరకు సమ్మెను కొనసాగిసా_మన్నారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్ష కార్యదర్శులు యాదమ్మ, భాగ్య, పద్మ, ఆశ వర్కర్స్ నాయకురాలు సునీత, లక్ష్మీ, భువనేశ్వరి, సౌజన్య, చంద్రలేఖ, నాగలక్ష్మి, మల్లేశ్వరి,మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల :ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ మొండి వైఖరి నశించాలనీ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి టి సత్తయ్య ,భాగీ కృష్ణయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో నిరవధిక సమ్మె మూడో రోజు జరిగింది. బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి కావేరమ్మపేట సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరి సెంటర్లో రెండు గంటలపాటు ధర్నా నిర్వహించారు. అనం తరం డాక్టర్ సమతకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో శివలీల ,నర్సమ్మ, శ్రీదేవి, లలిత, సుగుణ, పద్మ ,సుజాత, జయలక్ష్మి, కృష్ణవేణి పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజుకు చేరింది ఈ సందర్భంగా ఆశా కార్యకర్తల అధ్యక్ష కార్యదర్శులు విజయలక్ష్మి లక్ష్మి మాట్లాడుతూ ఆశలను వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



హన్వాడలో..

మిడ్జిల్ : ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న సమయంలో ఆమె మాట్లాడారు. లెప్రసీ సర్వేలో వస్తున్న ఇబ్బందులను ప్రభుత్వం పరిష్కరించాలని వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఆశలకు పని భారం తగ్గించి జాబు కార్డులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 32 రకాల రిజిస్ట్రేషన్ వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలి వాటితో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సుగుణమ్మ నర్మదా, విజయలక్ష్మి, చెన్నమ్మ ,శశికళ, చంద్రకళ, అంజమ్మ జుబేదా బేగం, లక్ష్మమ్మ, యాదమ్మ లక్ష్మి, వివిధ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



మిడ్జిల్‌లో..



జడ్చర్లలో

నవ తెలంగాణ మిడ్జిల్

దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తీసుకొచ్చారని తెలంగాణ పథకాలే దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట 46 కళ్యాణ లక్ష్మి, షాది ముబార చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదింటి ఆడబిడ్డ తల్లిదండ్రుల్లో భరోసా ఇస్తున్న పథకాలు కళ్యాణలక్ష్మి,షాది ముబారాక్ పథకం అని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పేదింటి ఆడబిడ్డ పెళ్లికి రూ. లక్షా 116 అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కుల మత వర్గ పార్టీ,ప్రాంతీయ భేదాలు లేకుండా నిరుపేదలకు పథకం వర్తింపచేస్తున్నట్లు గుర్తు చేశారు. రానున్న రోజుల్లో పేద ప్రజలకోసం మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు రానున్నట్లు తెలిపారు .తెలంగాణ దేశంలో అన్ని రంగాల్లో ముందంజలో ఉంది అని అన్నారు.అంతకుముందు ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ యాదయ్య ఎంపీపీ బరిగెల సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ బాలు , తాసిల్దార్ రాజు నాయక్, ఆర్ ఐ రామాంజనేయులు ,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పాండు ,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి,సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు జంగా రెడ్డి, సర్పంచ్ రాధిక వెంకట్ రెడ్డి,నారాయణ్ రెడ్డి,సంయుక్త రాణి జైపాల్ రెడ్డి,మల్లమ్మ భీరయ్య,రాధిక ప్రతాప్ రెడ్డి,సునీత నర్సింహ రెడ్డి,భాస్కర్ నాయక్,మార్కెట్ డైరక్టర్ లు కడయ్యా,వీరారెడ్డి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రజా సంఘాల నాయకులు కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు బాగి కృష్ణయ్య ,బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, రజక సంఘం జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్, బీసీ సేన నాయకులు, బొల్లెమోని నిరంజన్, సురభి విజయ్ కుమార్, గోపాల్ ముదిరాజ్, పోలేపల్లి రాఘవేందర్ , గొడుగు,నర్సింహులు, శివ రాములు, కట్ట మురళి,రమేష్,నాగ సాయిలు,మహేష్ అల్లే బోయినపల్లి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : తెలంగాణ సిద్ధాంతకర్త కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని కల్వకుర్తి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బీసీ సబ్ ప్లాన్ సాధన తాలూకా అధ్యక్షులు రాజేందర్ తదితరులు కొండ లక్ష్మణ్ బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, మాజీ చైర్మన్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన తండాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ -బాలానగర్

రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు గిరిజనులను ఆదుకోవడానికి గిరిజన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ప్రతి గిరిజన తండాకు నీటి సౌకర్యం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అని రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్ అన్నారు. బుధవారం బాలానగర్ మండల్ పరిధిలోని చింతకుంట తండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా ప్రభుత్వం తండాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఉద్దేశించి ప్రసంగించిన లక్ష్మణ్ నాయక్, ఇంకా ప్రభుత్వం చేయాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని మళ్లీ ఎన్నికలలో ముఖ్యమంత్రి అయితే మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తారని ఆయన అన్నారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారుపాల్గొన్న నాయకులు నాగేందర్ నాయక్, పుల్యానాయక్, నార్య నాయక్,కె. చందర్ నాయక్,రాంలాల్ నాయక్.సూర్య నాయక్, మంజ్య నాయక్,,శ్రీనివాస్ నాయక్, కె. రమేష్ నాయక్,ఎస్. లక్ష్మణ్ నాయక్,హీరో నాయక్, నరసింహ నాయక్,శంకర్ నాయక్, శివ నాయక్, పవన్ నాయక్, గిరిజన రైతులు, మహిళలు పాల్గొన్నారు, అనంతరం లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో 55మంది నాయకులు, యువకులు,మహిళలు కాంగ్రెస్ పార్టీ నుండి బి.ఆర్ఎస్ పార్టీ లో చేరారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

మిడ్జిల్ :అంగన్వాడి టీచర్లు న్యాయమైన డిమాండ్ కోసం గత 17 రోజుల నుండి సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అంగన్వాడి టీచర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్వాడి సమ్మెలో పాల్గొని మాట్లాడారు, అంగన్వాడి టీచర్లను ఉద్యోగం పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, శంకర్ నాయక్, పర్వతాలు ,జాంగిర్, అంగన్వాడి టీచర్లు ఈదమ్మ మైమూదా లీలావతి నర్మదా వెంకటమ్మ సైదమ్మ చుక్కమ్మ వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్లు వెల్పార్లు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ.. ఆశయాలను కొనసాగించాలి : కలెక్టర్



వనపర్తి : కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. బుధవారం కొండా లక్ష్మణ్ బాపూ 108వ జయంతి వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బీసీ. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా కలెక్టర్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజవంతంగా అమలు చేస్తుందని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని, ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సంఘం సభ్యులు నీలి నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తొలి, మలి విడత ఉద్యమంలో కొండా లక్ష్మణ్ నిస్వార్థంగా పోరాటం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కొరకు తన స్వంత ఇంటిని కార్యకర్తల సమావేశంకు కేటాయించిన నిస్వార్థపరుడనీ కొనియాడారు. వనపర్తి జిల్లాలో కొండా లక్ష్మన్ బాపుజీ విగ్రహస్థాపనకు సహకరించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖాధికారి బీ. సుబ్బారెడ్డి, జిల్లా అధికారులు, రజక సంగం జిల్లా అధ్యక్షులు విజయ్ ,కోశాధికారి పాపన్న గౌరవ సలహాదారులు సత్యనారణ రాములు బాలస్వామి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో బుధవారం ఆశ్చర్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమాలలో తహసీల్దార్ రాజు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్లు అశ్విని కుమార్ , మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయల తనిఖీ



వనపర్తి రూరల్ : వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయాన్ని జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్ సందర్శించారు. ఆయన రాకతో ఎస్పీ రక్షితకే మూర్తి మొక్కను అందజేసి ఆహ్వానించారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీసు ప్రధాన కార్యాల యంలో ఉన్న వివిధ విభాగాలను సందర్శించి డీసీఆర్బీ జిల్లాలో నమోద వుతున్న కేసులపై అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ రికార్డ్స్, ఫైల్స్‌ను ఎస్బీ ఇంటలిజెన్స్, కమాండ్ కంట్రోల్ రూమ్, ట్రాఫిక్ ఈ చాలాన్ ఆఫీస్, ఫింగర్ ప్రింట్ బ్యూరో, ట్రైనింగ్ సెంటర్స్, కమ్యూనికేషన్ కార్యాలయం, డీపీఓ స్టోర్ సంబంధిత అన్ని విభాగాలను పరిశీలించారు. ఏ బీ సీపీఎం సెక్షన్ పనితీరును పరిశీలించారు. ఏఆర్ పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి ఎస్కార్ట్ ,గార్డ్స్, వీఐపీ, బందోబస్తు తదితర అంశాలపై అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు అంకితా భావంతో విధులు నిర్వహించాలని సమిష్టిగా విధులు నిర్వహించినప్పుడు ఏదైనా సాధించవచ్చని సూచించారు. పోలీసు కార్యాలయం పచ్చదనం, పరి శుభ్రత, ఆహ్లాదకరమైన ఉండాలని, ఇక్కడ ఆ విధంగా ఉన్నందుకు సిబ్బందిని అభినందించారు. శాంతి భద్రతల విషయంలో వనపర్తి పోలీసులు మంచిగా పనిచేస్తున్నారని అభినందించారు. శాంతి భద్రతలను పరిరక్షించడానికి ఎస్పీ పర్యవేక్షణలో జిల్లా పోలీసులు విజయవంతంగా కృషి చేస్తున్నారని కొని యాడారు. జిల్లాలో ఉన్నటువంటి సర్కిల్ పోలీస్ స్టేషన్‌లు, శాసనసభ్యుల నియోజకవర్గాల పరిధి, జిల్లా భౌగోళిక పరిధిలపై ఎస్పీ డిఐజికి వివరించారు. అనంతరం కొత్తకోట సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలో ఉన్న రికార్డ్స్‌ను, సీడీ ఫైల్స్‌ను పరిశీలించారు. కేసుల్లో శిక్షల శాతం పెంచాలని సూచించారు . అనంతరం ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామదాసు తేజావత్ , డీఎస్పీ ఆనందారెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ మధుసూదన్, వనపర్తి సీఐ మహేశ్వర రావు, కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి ఆత్మకూరు సీఐ శ్రీరత్నం , ఏవో తాజుద్దీన్ , రిజర్వు ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు , అప్పలనాయుడు , ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భీమ కాలువలో పూడికతీత పనులు

వీపనగండ్ల : మండలంలోని కల్వరాల , సంగి నేనిపల్లి, వీపనగండ్ల గ్రామాల రైతులకు భీమా పేస్ వన్ కాల్వలో జమ్ము గడ్డి, మట్టి పూడక పోవడంతో కాలువ నీరు సరిగా రాకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి డ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఎంపీపీ కమలేశ్వరరావు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ ఆయన సహకారంతో వారి సహకారం హిటాచి తో కాలువలో ఉన్న జమ్ము గడ్డిని, మట్టిని తొలగించి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. రైతులు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అర్హులందరికీ దళిత బంధు అమలు చేయాలి

వీపనగండ్ల : అర్హులందరికీ దళిత బంధు, గృహ లక్ష్మీ పథకం అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో మండల కమిటీ సమావేశం గ్రామ సర్పంచ్ ఆర్ మౌలాలి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న దళిత బంధు, గృహలక్ష్మి పథకం అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంట రుణమాఫీ రైతులకు ఏకకాలంలో చేయకపోవడం వల్ల వడ్డీ భారం రైతులపై పడుతుందన్నారు. పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణయ్య, ఎండీ, మహబూబ్ పాషా, మురళి, మండల నాయకులు సంగినేనిపల్లి సర్పంచ్ ఆర్ మౌలాలీ, రామచంద్రయ్య గౌడ్, బాల గౌడ్, ఆశన్న నిరంజన్ ముత్యాలు, ఖాజా హుస్సేన్, రవిప్రసాద్ పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమావేశం

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద హైదరాబాద్ లోని బర్కత్పురా పీఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బీడీ కార్మికుల పీఎఫ్ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికుల పీఎఫ్ నమోదులో జరిగిన పొరపాట్లను తెలియపరచి వారి నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పీఎఫ్ అధికారులు వెంకటరమణ , మున్సిపల్ చైర్మన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ,వైస్ చైర్మన్ గోపి మున్సిపల్ కమిషనర్ ఖజా పాషా,బీడీ సంఘం నాయకులు, సీ.రాజు, సామేలు, బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని ఎం.వీ.రామన్ హైస్కూల్ బుధవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేత పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ కవర్లపై ప్రదర్శన నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి ,కమిషనర్ నాగరాజు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

94వ రోజుకు చేరిన స్వీపర్ల రిలే దీక్షలు



వనపర్తి : జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల స్వీపర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 94 వ రోజుకు చేరాయి. కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే. మాసన్న మాట్లాడుతూ.. డిమాండ్లను పరిష్కరించటం ప్రభుత్వ కర్తవ్యం అని, సీఎం కేసీఆర్ ప్రభుత్వం బాధ్యతను విస్మరిస్తుందని, చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. రూ. 15 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. మరణించిన ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శోభారాణి, ఖాజా పాషా స్వీపర్లు పాల్గొన్నారు.

సమ్మెపై స్పందించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు
- 17వ రోజు సమ్మెలో వంటావార్పు



నవతెలంగాణ - వనపర్తి

అంగన్వాడీ టీచర్లు , హెల్పర్లు చేపట్టిన సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే చంద్రబాబుకు పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్స్ పరిష్కరించాలని సీఐటీయూ, సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె బుధవారానికి 17వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులపై స్పందించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడీ ఉద్యోగులను తొలగిస్తామని భయపెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలవక పోవటం అప్రజాస్వామికమన్నారు. మళ్ళీ పాత పద్ధతిలోనే అంగన్వాడీ ఉద్యోగులను మోసం చేస్తూ ఐసీడీఎస్ మంత్రి హామీలు సమస్యలను పరిస్కారం చేయక పోగా మరింత అసంతృప్తిని పెంచాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని జేఏసీ అంగన్వాడీ ఉద్యోగులకు సూచించిందని అన్నారు. ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ పోరాటంలో లేని సంఘాలతో చర్చలు జరపడం దారుణం అన్నారు . అతి ముఖ్యమైన డిమాండ్స్ పర్మినెంట్, కనిసవేతనం, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంపు తదితర ముఖ్యమైన డిమాండ్స్ ను ప్రస్తావించలేదన్నారు. మళ్లీ అంగన్వాడి ఉద్యోగుల్ని మోసం చేసేలా కాకుండా న్యాయం చేయాలని కోరారు. ఈ మోసపూరిత విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోరాడే సంఘాలను చర్చలకు పిలిచి సమ్మెను సామరస్యంగా పరిష్కరించాలని, లేనట్లయితే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిలు సూర్యవంశం రాము, మద్దిలేటి, ఎన్. రాములు, జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మి, సుమతి, జ్యోతి, శారద, అరుణ, నాగేంద్ర, వెంకటేశ్వరమ్మ, రమాదేవి, సునంద, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

వీపనగండ్ల : అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. వీరికి రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ఎండీ ,మహబూబ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. వీరి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వీరికి మద్దతుగా ప్రజా సంఘాలు పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు ఆశన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నిరంజన్, రైతు సంఘం నాయకులు ఖాజా హుస్సేన్ , రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు పని భారం తగ్గించి.. జాబ్ చార్ట్‌ను విడుదల చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



వనపర్తి : ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి జాబ్ చార్ట్ ను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో బుధవారం మూడవరోజు సమ్మెను సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారన్నారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచేయడం, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. వీటితోపాటు గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు, ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలకు నేటికీ నిర్ణయం చేయకపోవడంతో ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారన్నారు. గతంతో పోలిస్తే ఈ కాలంలో ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగిందన్నారు. పారితోషికంతో పాటు పారితోషికాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశలతో చేయిస్తున్నదన్నారు. ఇంత పని చేస్తున్నా ఆశాలకు కేవలం రూ. 9750లు పారితోషకాలు మాత్రమే ప్రభుత్వం చెల్లించడం దారుణమన్నారు . ఆశల పారితోషకాలను రూ.18,000 కు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. టీబీ, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలోవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిల డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. 32 రకాల రిజిస్టర్స్ ను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని కోరారు. క్వాలిటీతో కూడిన ఐదు సంవత్సరాల పెండింగ్ యూనిఫాం వెంటనే ఇవ్వాలన్నారు. ఆశావర్కర్లకు ప్రసూతి సెలవుల పైన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం ఆశా కార్యకర్తల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమ్మెకు జేఏసీ నాయకులు కవి గాయకుడు రాజారాం ప్రకాష్ ఆటపాటతో అలరించి ఆశా కార్యకర్తల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ, సునీత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, గంధం నాగరాజు, మద్దిలేటి, సీఐటీయూ జిల్లా నాయకులు, డబ్బు కళాకారుడు ఎన్. రాములు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్య, అనసూయ ,చిట్టెమ్మ, అలివేల, నీలమ్మ, పుష్ప, సంధ్య, మంజుల శ్యామల రాధ, లక్ష్మీదేవి, అరుణ, లావణ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఆత్మకూరు : గురువారం మండలంలోని మూలమల్ల ,ఆత్మకూరు, మేడిపల్లి ,మోట్లంపల్లి, గ్రామాలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి వస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ, మండల ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరై ఇట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా తెప్ప సురేష్



రేవల్లి : మండలంలోని తలుపునూరు గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకుడు తెప్ప సురేష్ నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా (రెండవసారి) ఎన్నికావడం జరిగింది. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డులో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సురేష్ మాట్లాడుతూ, మరోసారి నన్ను మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థికి మొబిలిటి వాకింగ్ మిషన్ అందజేత



మదనాపురం : మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థి అరవింద్‌కి సమగ్ర శిక్షణ ఆలింకో క్యాంపు నుంచి బహూకరించిన మొబిలిటీ వాకింగ్ మిషన్‌ను తల్లి సుశీలకు ఐఈఆర్టి నరేంద్ర సమక్షంలో సర్పంచ్ టీకే శారదకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది అందజేశారు. అదేవిదంగా మధ్యాహ్న భోజన ఏర్పాట్లను సర్పంచ్ శారదకృష్ణ పరిశీలించి భోజనం చేశారు. ప్రభుత్వం సూచించిన మెనూని పాఠశాలలోని విద్యార్థులకు సక్రమంగా అందించే విదంగా తోడ్పడాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పావనం చంద్రశేఖర్, ఉపాధ్యాయ సిబ్బంది మాన్యనాయక్, మమతా రెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగినది. ఇట్టి సమావేశానికి ఎంపీపీ చుక్క మాలతి అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు .ఈ సందర్భంగా సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, జెడ్పీటీసీ సరోజ, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఏ రాజు, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమ్మె నిర్ణయాలు అమలు చేసే వరకు పోరాడుతాం

- సీఐటీయూ, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు మండ్ల రాజు, గణేష్



వనపర్తి : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నిర్ణయాలు అమలు చేసే వరకు పోరాడుతామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, ఐఎఫ్టీయూ జిల్లా నాయకులు గణేష్ పేర్కొన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చౌక్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సభకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం అధ్యక్షత వహించగా సభను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, ఐ ఎఫ్‌టీయూ జిల్లా నాయకులు గణేష్‌లు మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు 34 రోజులు సమ్మె చేశారన్నారు. ఆ సమ్మె సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమస్యను పరిష్కరిస్తాం సమ్మె విరమించండి అని జేఏసీ నాయకత్వాన్ని రెండుసార్లు చర్చలకు పిలిచారని గుర్తు చేశారు. రెండవసారి చర్చల సందర్భంగా 17 డిమాండ్ల నుండి మూడు డిమాండ్లు మాత్రమే పరిష్కరిస్తానని చెప్పి మిగతా డిమాండ్లను నేను పరిష్కరించలేను అని చెప్పారని తెలిపారు.రాష్ట్రంలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు అన్ని తరగతులకు ఉద్యోగుల వేతనాలు 30 శాతం పెంచి పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచకపోవడం చాలా దారుణమన్నారు. అసెంబ్లీ సందర్భంగా 21 మంది ఎమ్మెల్యేలు జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో సమస్యలు పరిష్కరిస్తాన హామీ ఇచ్చిన నేటి వరకు కూడా పంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకపోవడం మోసపూరిత నిర్ణయమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మాట తప్పడం సరైన పద్ధతి కాదని, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు హనుమంతు నాయక్, పుష్ప, రాములు, సుబ్బయ్య, వెంకటయ్య, హనుమంతు నాయక్, రాములు, పుష్ప సుగ్రీవుడు దాస్, హనీఫ్, చంద్రశేఖర్ , శ్రీను ,శివ, కురుమయ్య రాజ్ కుమార్, నరేష్, తిరుపతయ్య, కృష్ణ పాల్గొన్నారు.

ఈ కేవైసీలో సవరణలు చేయాలి



ఆత్మకూరు : అమరచింత పట్టణంలో బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల నాయబ్ తహసీల్దార్ కు ఈ కేవైసీలు సవరణ చేయాలని వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ , మండల అధ్యక్షుడు కే శంకర్ మాట్లాడుతూ.. రేషన్ కార్డులో పేర్లు ఉన్నటువంటి ప్రతి ఒక్క లబ్ధిదారులు ఆయా రేషన్ షాపులకు వచ్చి ఈ కేవైసీ చేయాలని ప్రభుత్వం నిబంధనలు సరికాదని అన్నారు. చాలామంది ప్రజలు వేలిముద్రలు పడక ఇబ్బంది పడుతున్నారని అటువంటి వారికి ఐరిస్ విధానం ద్వారా ఈకెవైసీ చేయాలని సూచించారు. సీఎస్సీ మీసేవ సెంటర్లుకు ఈ కేవైసీ చేసుకునేందుకు ప్రజలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కొత్త రేషన్ కార్డులకు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని, రేషన్ కార్డులు మార్పులు ,చేర్పులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బెక్కెం కురుమన్న, అంజి, సవరన్న, కాసిం , ఖాజా పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రేవల్లి : గోపాల్ పేట్ మండల పరిధిలోని పోలికపహాడ్ గ్రామంలో మణిగిల్ల వెంకటయ్య తండ్రి పెంటయ్య రెండు రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం ఉదయం 6 గంటలకు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తూడిమేగా రెడ్డి మాజీ సర్పంచ్ వర్యులు మందా సత్య షీలా రెడ్డితో రూ. 5000లను పంపించడం జరిగింది. ఈ రూపాయలను కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుంబానికి అందించారు.ఈ కార్యక్రమంలో పోలికపాడు గ్రామానికి చెందిన గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి, పిట్టల అబ్దుల్లా, రాయ పురం బాలస్వామి, ఏదుట్ల రవి, నలబోతుల శివకుమార్, నలబోతుల కృష్ణ య్య, మహంకాళి కురుమయ్య, పిట్టల మహేష్, ఎండీ మంజూరు పాల్గొన్నారు.

ఉరేసుకొని వ్యక్తి మృతి



మదనాపురం : మదనాపురం మండలంలోని కర్వెన గ్రామానికి చెందిన బోయ ఆంజనేయులు తండ్రి ఎర్ర కృష్ణయ్య(47) మంగళవారం రాత్రి ఉరేసుకొని మృతి చెందాడు. ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం... బోయ అంజనేయులు ఆయన భార్యతో గొడవ పడి మనస్తాపం చెందాడని, క్షణికవేషంలో రాత్రి తొమ్మిది గంటల సమయంలో గ్రామ శివారులోని ప్రదీప్ రెడ్డి మామిడి తోట పక్కలున్న ఓ చెట్టుకు తాడు సహాయంతో ఉరేసుకొని మృతి చెందినట్లు వివరించారు. వెతుకుతూ గమనించిన భార్య ఆంజనేయులును ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడున్న వైద్యాధికారులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు సూచించారని పేర్కొన్నారు. ఆయనకు భార్యతో పాటు కుమారుడు, కూతురు ఉన్నట్లు వెల్లడించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

- పద్మశాల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్

నవ తెలంగాణ - అచంపేట్ రూరల్



ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు, తెలంగాణ ఉద్యమ నిర్మాత పద్మశాలి పితామహుడు కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతిని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పద్మశాలి కుల బాంధవులు బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోట కిషోర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి, మలి దశ ఉద్యమంలో బాపుజీ గారు ఉద్యమాన్ని ముందుండి నడిపించారన్నారు. 1969లో తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన మహనీయుడని, జలదృశ్యంలో తన ఇంటిని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చిన మహోన్నత వ్యక్తి బాపూజి అని కొనియాడారు. అచ్చంపేట పట్టణంలో బాపూజీ గారి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. బాపూజి గారి జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు పులిజాల శ్రీనివాసులు, మహిళా సంఘం అధ్యక్షురాలు కర్నాటి నిర్మల, దాసుపత్రి శకుంతల, పులిజాల యాదగిరి, మ్యాకల సత్యనారాయణ, పులిజాల రమేష్ , గుర్రం మల్లికార్జున్ , రంగరాజు, మాకం సైదులు, దాసు సాయిబాబు, కుకుడాల శ్రీనివాసులు, కోకల సంతోష్, గంజి రమేష్, దాసు శ్రీనివాసులు, ఇమ్మడి రమేష్, కర్నాటి నవీన్, కుకుడాల నారాయణమ్మ, వర్కాల బాలకిష్టమ్మ, క్యామ తిరుపతమ్మ లుపాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ : బీఆర్ఎస్

ఉప్పునుంతల : పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ లని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ రావు అన్నారు. ఉప్పునుంతల మండలం పెద్దాపురం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం తోళ్ల సాయిబాబు కుమారుడు అనారోగ్యం పాలు కాగా ప్రైవేటు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేసుకోవడం జరిగినది. అట్టి ఖర్చులను ప్రభుత్వం నుండి మంజూరు కొరకు అచ్చంపేట ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు దృష్టికి తీసుకుపోగా తక్షణమే ప్రభుత్వం నుంచి 52 వేల మంజూరు చేయించారు. అదేవిధంగా బీసీ బంధు ద్వారా గ్రామం నుండి ఇద్దరు లబ్ధిదారులకు లక్ష రూపాయలు చొప్పున. రెండు లక్షలా రూపాయలు చిలకేశ్వరం కురుమయ్య, మాదుగుల బిక్షపతి, బీసీ కులాల వారికి రెండు చెక్కులు మంజూరు కావడం జరిగింది. చెక్కులను ఉప్పునుంతల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త రవీందర్ రావు పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ కొత్త శిరీష రవీందర్ రావు గారు వార్డ్ నెంబర్లు సైలాబ్, బురాన్, రెనయ్య, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గెలువయ్య, తోళ్ల పర్వతాలు, యాదయ్య, యూత్ అధ్యక్షులు రమేష్, పాల్గొన్నారు.

ఈవీఎంపై అవగాహన



కల్వకుర్తి : రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఈవీఎం, వివిప్యాడ్ నిర్వహణపై పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఈవీఎంల పనితీరును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్యం, సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రెడ్డి, మాజీ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు భోజిరెడ్డి, కమిషనర్ అశ్రుత్ కుమార్ పాల్గొన్నారు.

బల్మూరు : మండల పరిధిలోని చెంచుగూడెం గ్రామంలో ఈవీఎం మిషన్లను ఎలా ఉపయోగించాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపి రామ్ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మారుమూల గ్రామాల ప్రజలను చైతన్యవంతం చేసేందుకు గ్మంలో ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రధానంగా గిరిజన గ్రామాలైన చెంచుగూడెం లక్ష్మీ పల్లి వెంకటగిరి రామగిరి నర్సాయిపల్లి వంటి గ్రామాలలో ఈవీఎంలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయా గ్రామాలలోని ప్రజలు ఈవీఎంల అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజనమ్మ తహసిల్దార్ సలీముద్దీన్ ఆర్ ఐ శివ గ్రామస్తులు ఉన్నారు.

శిలాఫలకం ధ్వంసం పై సర్పంచ్ ఫిర్యాదు..

నవతెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని బైరాపూర్ గ్రామంలో వాగుపై వంతెన నిర్మాణం చేపట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రారంభ శంకుస్థాపన శిలాఫలకాన్ని బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని గ్రామ సర్పంచ్ దార్ల కుమార్ గురువారం ఎస్సై శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఈనెల 20న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధికారికంగా బ్రిడ్జి పనులను కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ రూ. 3.5 కోట్లతో ప్రారంభిస్తూ శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. శిలాఫలకాన్ని గుర్తుతెలియని వ్యక్తులు రాజకీయ కక్షతో కుట్ర పూరితంగా ప్రభుత్వానికి చెందిన శిలాఫలకాన్ని ట్రాక్టర్ వాహనంతో ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంఘటన స్థలానికి వెల్దండ ఎస్ఐ శ్రీనివాస్ వెళ్లి శిలాఫలకం ప్రదేశాన్ని పరిశీలించాలి. సంఘటనపై పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గడప గడప కు హత్ సే హాథ్ జోడో

నవతెలంగాణ -బల్మూరు



మండల పరిధిలోని రాంనగర్ కాలనీలో కాంగ్రెస్ హస్య జోడో యాత్ర లో భాగంగా గడపగడపకు తిరిగి ప్రచారం చేయడం జరిగిందని డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప గడప లో మాట్లాడుతూ..రైతు డిక్లరేషన్ కింద రైతులకు రూ.2 లక్షలు రుణమాఫీఆడ బిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలెండర్ ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కలిపి ?పెన్షన్ రూ.8వేలు.. భూమి లేని కూలీలకు ప్రతి ఏడాదికి రూ. 12వేలు యూత్ డిక్లరేషన్ కింద 18 ఏండ్లు పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాల భర్తీతో పాటు తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేత.నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతినెల 4000 రూ, నిరుద్యోగ భృతి చెల్లింపు. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ఏర్పాటు అని తెలుపుతున్నారు.. ఈ కార్యక్రమంలో బల్మూరు మండల పార్టీ అధ్యక్షుడు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేస్తా..

నవతెలంగాణ - ఊరుకొండ

గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేసి అందుబాటులోకి తెస్తానని గ్రామ సర్పంచ్ దుబ్బ వనజ బాలస్వామి అన్నారు. బుధవారం ఊరుకొండ మండలం ఇప్పపహాడు గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు సర్పంచ్ వనజ బాలస్వామి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. నూతన గ్రామపంచాయతీ భవనానికి ఈజీఎస్ నిధుల నుండి 22 లక్షల రూపాయలు కేటాయించినటువంటి మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్, ఏఈ నరేందర్, ఉప సర్పంచ్. రవి ప్రశాంత్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ సాకేత్ రెడ్డి, వార్డు సభ్యులు సుందర్ రెడ్డి, కానుగుల లక్ష్మీ, గోరేటి చెందు కవిత రమేష్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డ, గ్రామ పెద్దలు దుబ్బ శివ, ఫీల్డ్ అసిస్టెంట్ డి.కృష్ణయ్య, పాపిశెట్టి ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ మహేష్, శ్రీశైలం, దుబ్బ శేఖర్, కిషోర్ రెడ్డి, సురేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హై సేవ కార్యక్రమంపై అవగాహన

నవ తెలంగాణ -బిజినేపల్లి

మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమం పాలెం లోని ప్రాథమిక పాఠశాలలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జ్యోత్స్న అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి రేణుక ఉపాధ్యాయురాలు సరళ పాల్గొన్నారు.

పౌరసరఫరాల బియ్యం గోధుమలు తనిఖీ

నవ తెలంగాణ- కొల్లాపూర్



పట్టణంలోని పౌరసరఫరాల బియ్యం గోదామును రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీ సీతారామారావు బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాంలో పనిచేస్తున్న గోదాం ఇంచార్జి రాములను గోదాంలో ఉన్న రైస్ స్టాక్ ను స్కూళకు అంగన్వాడీ లకు హాస్టళ్లకు పబ్లిక్కు అందజేస్తున్న రైస్ డీలర్లకు బియ్యం వివిధ రకాల కేటాయింపులను గురించి ఆరా తీశారు. గోదాం పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. వచ్చే సీజన్ గన్ని బ్యాగులు సరిపడా నిలువ చేసుకోవాలని విటమిన్ రైసు సమతూకంగా రైస్ లో కలిపే విధంగా చూడాలని వారికి తెలిపారు. ఈ తనిఖీల్లో డీఎస్ఓ జిల్లా పౌరసర్పరాల అధికారి స్వామి, కుమార్ ,ఎన్ఫోర్స్మెంట్ రామ్మోహన్ ఆర్డిఓ, ఎంఆర్ఓ ఆర్ఐ, అధికారులు ఉన్నారు.

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఆడేందుకు కృషిచేస్తా

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఆడేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శాంతకుమారితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట మండలం చేదురుబావి తండా కు చెందిన రాత్లావత్ దినేష్ నాయక్ అండర్-19 తెలంగాణ స్టేట్ కి ఎంపిక కావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి క్రీడాకారుడుని



ప్రోత్సహించి జాతీయస్థాయి క్రీడా పోటీల్లో ఆడేందుకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. దినేష్ కి తండ్రి లేకున్నా తల్లి కూలీ పనులు చేస్తూ ప్రోత్సహించడం ఆ తల్లికి కొడుకు పై ఉన్న ప్రేమ అమోగయోగ్యమైనదని పేర్కొన్నారు.గ్రామీణ క్రీడలను, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం వారికి తోడుగా నిలుస్తుందన్నారు. అచ్చంపేటలో త్వరలో అచ్చంపేట ప్రీమియర్ లీగ్ సంబంధించినటువంటి టోర్నమెంట్ త్వరలోనే నిర్వహిస్తామని వివరించారు. క్రీడాకారుడు దినేష్ కి కావలసినటువంటి అన్ని విధాల సహాయం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారుడు దినేష్ నాయక్ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అరుణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసీరాం నాయక్, సీనియర్ నాయకులు అమీనొద్దీన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్ ,పస్య పద్మలు



నవ తెలంగాణ - కందనూలు

కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్ ,పస్య పద్మలు డిమాండ్ చేశారు బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ విద్యుత్ సవరణ చట్టం ఉపసంహరించుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఢిల్లీ పంజాబ్ హర్యానా ఉత్తర్ ప్రదేశ్ రైతులపై మోపిన క్రిమినల్ కేసులు ఎత్తివేయాలని కనీసం మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం తేవాలని దేశవ్యాప్తంగా రైతులకున్న అన్ని రకాల అప్పులను మాఫీ చేయాలని అదేవిధంగా రైతులకు అనుకూలంగా ఫసల్ బీమా పథకాన్ని మార్చాలి రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం రైతులకి అందరికీ రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు సకాలంలో అందించాలని ఆయన కోరారు రాష్ట్రంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తికాకుండానే రాబోయే ఎన్నికల కోసం కొల్లాపూర్ లోని నార్లాపూర్ రిజర్వాయర్ దగ్గర ఒక మోటారు ప్రారంభించి రెండు గంటలు నీటిని ఎత్తిపోయడం రాష్ట్ర రైతాంగాన్ని ప్రజలను మోసం చేయడమేనని వారు ఎద్దేవా చేశారు కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని టీఆర్ఎస్ పార్టీలు కూడా బలుక్కుని ప్రజలను రైతాంగాన్ని విద్యార్థులను వ్యవసాయ కూలీలను మోసం చేస్తున్నారని వారు విమర్శించారు .ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కాలేశ్వరం మాదిరిగా అధిక నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు అధ్యక్షులు చిలుక బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దేశీయ నాయక్ ,బాల పేరు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలమురళి, అధ్యక్షులు కృష్ణా, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య, జిల్లా నాయకులు ఎండి మాలిక్ ,వి వెంకటేష్ సత్యనారాయణ ,శివశంకర్, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ, ధర్నా



కందనూలులో..

నవ తెలంగాణ- కందనూలు

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు చంద్రకళ సువర్ణ లక్ష్మి ,శకుంతల జయ శ్రీ, అమీనా ,శివమ్మ ,నాగలక్ష్మి గౌరమ్మ శోభ అలివేల కృష్ణవేణి ,వసంత ,భాగ్యమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు డిమాండ్ చేశారు. ఆయన బుధవారం వంగూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్స్ చేపట్టిన ధర్నాకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మానసి , సిహెచ్ఓ సుధాకర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు చంద్రకళ కార్యదర్శి ఉమాదేవి ఉపాధ్యక్షులు సుమతమ్మ సహాయ కార్యదర్శి సూర్య కళ మండల నాయకులు అలివేలమ్మ లక్ష్మమ్మ వెంకటమ్మ సైదమ్మ ,ప్రియాంక ,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బల్మూరు : ఆశ వర్కర్ల సమస్యలు తక్షణం పరిష్కరించాలని మండల కేంద్రంలో బుధవారం ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమర్జెన్సీని కూడా గుర్తు చేసుకోకుండా నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని శంకర్ నాయక్ అన్నారు. బల్మూరు మండల కేంద్రంలోని హాస్పిటల్ ముందు గంటసేపు బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం మెడికల్ అధికారి రజినికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు లక్ష్మీ విజయ, రాధ ,జయమ్మ ,చిట్టెమ్మ ,లలిత, యాదమ్మ, సాయిలమ్మ, కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా 3వ రోజు వెల్దండ ప్రభుత్వాసుపత్రి ఎదుట ధర్నా చేసి నిరసన తెలిపారు. అంతకు ముందు బస్టాండ్ ఆవరణలోని దీక్ష శిబిరం నుండి శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు స్వప్న , మంగమ్మ , లక్ష్మమ్మ, పద్మ , శ్రీదేవి, శ్రీదేవి , సాయమ్మ,రాజమణి, దేవకమ్మ ,అనిత, యాదమ్మ,సంతోష పాల్గొన్నారు.

తెలకపల్లి : ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం నెలకు 18 వేల రూపాయలు చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్. అన్నారు.బుధవారం తెలకపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా కార్యకర్తలు నిరసన ధర్నా నిర్వహించారు . కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు బాలమణి పుష్ప స్వప్న భారతి వరలక్ష్మి చంద్రకళ కళావతి పాల్గొన్నారు.



తెలకపల్లిలో..



పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి : ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనియెడల చేస్తాను జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశ కార్యకర్తలు సమ్మె చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు సమ్మె శిబిరం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలీగా బయలుదేరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి అన్నపూర్ణ, రాణి ,రేణుక ,భాగ్యమ్మ, కరుణ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు మూడవరోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.

ఊరుకొండ : గ్రామాల్లో ప్రతినిత్యం వెట్టి చాకిరి చేస్తున్న ఆశ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి నర్మద లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఊరుకొండ మండల కేంద్రంలోని ప్రాథమిక హెల్త్ సెంటర్ వద్ద ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మూడవరోజు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి,యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, భాగ్య, అమృత, వెంకటమ్మ పుష్ప, బాలమని, అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చి గడ్డి తింటూ అంగన్వాడీల నిరసన

- తెలకపల్లి, కల్వకుర్తిలో వంటావార్పు
- మద్దతు తెలిపిన ఈటెల రాజేందర్

నవతెలంగాణ -తెలకపల్లి

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ డిమాండ్ చేశారు బుధవారం తెలకపల్లి మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగులు సమ్మె శిబిరం వద్ద వంటావార్పు నిర్వహించి శిబిరంలోనే భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల ప్రాజెక్టు కార్యదర్శి డి చంద్రకళ అక్బర్ సుకన్య విద్యావతి జ్యోతి అలివేలు మంగ వరలక్ష్మి తతలు పాల్గొన్నారు.

బల్మూరు : అంగన్వాడీల సమస్యలు తీర్చాలని చేపట్టిన నిరవధిక సమ్మె 17వ రోజుకు చేరుకున్నది. సమ్మెలో భాగంగా బుధవారం పచ్చి గడ్డి నోట్లో



బల్మూరులో..

పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) మండల నాయకులు శంకర్ నాయక్ అంగన్వాడీలు సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుమూరు ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ ఉద్యోగులు వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ రాష్ట్రంలో దుర్మార్గ పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, అంగన్వాడి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సాయిలీల ,కార్యదర్శి నిర్మల, జ్యోతి, సులోచన ,కృష్ణవేణి ,అలివేల ,గీత, మాధవి, చంద్రకళ ,భారతి, విద్యావతి ,కాజాబి, లక్ష్మి, ఆదిలక్ష్మి, తాయాబి, అంజనమ్మ, రేవతి, చెన్నమ్మ ,శివలీలు పాల్గొన్నారు.

ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

కందనూలు : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయ ఆవరణలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ గర్వించే గొప్ప నేత అని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జి అన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ లక్ష్మప్ప, కుకుడాల వెంకటస్వామి నాగర్ కర్నూల్ పట్టణ పద్మశాలి సంఘము అధ్యక్షులు, గుజ్జర్ నిరంజన్ మాజీ అధ్యక్షులు, వనం సత్యం,చెన్న దుర్గాప్రసాద్ కార్యవర్గ సభ్యులు, తాటికొండ అనిల్, కార్యవర్గ సభ్యులు,ఉప్పల లక్ష్మయ్య కూరపాటి జగదీష్,గడ్డం దామోదర్, వర్గాల విజయ్ కుమార్, క్యామ శ్రీరాములుమాజీ అధ్యక్షులు, మాకం రామాంజనేయులు జాయింట్ సెక్రెటరీ, సాక కుమారస్వామి, మాజీ అధ్యక్షులు ఒగ్గు రమేష్ కార్యాలయ సిబ్బంది జనార్దన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బిజినేపల్లిలో..

బిజినేపల్లి : మండలం పాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పంచాయతీ కార్య నిర్వహణ అధికారి సంబచిన్న భీరయ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ టి సువర్ణ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది బుద్దుల స్వామి రెడ్డి పాల్గొన్నారు.

గణేష్ ని ఊరేగింపులో అపశృతి

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పరిధిలో సీబీ తండా గ్రామంలో మంగళవారం రాత్రి 11 గంటలకు గణేష్ నీ మజ్జనం ఊరేగింపులో సభావాత్ లచ్చింపతి (25) అకస్మాత్తుగా విద్యుత్ షాక్ కి గురవడం వలన వారి కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వాసత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోవడం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.మృతునికి భార్య గర్భవతిగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. విషయం తెలియగానే హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని పార్థివ దేహాన్ని సందర్శించిన అనంతరం ఆర్థిక సహాయం తెలుపుతూ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ, గ్రామ ప్రజలు, తదితరులు పరామర్శించారు.

మృతురాలి కుటుంబాన్ని వంశీకృష్ణ పరామర్శ

వంగూరు : వంగూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్వర్ కుమార్తె మరణించిన విషయం తెలుసుకున్న,డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పండిత్ రావు,ఎంపీటీసీ రమేష్ గౌడ్ రఫీ ఖదీర్, నాయకులు పాల్గొన్నారు.

సింధు వైన్స్ సీజ్

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని కల్వకొల్ గ్రామంలోని సింధు వైన్స్ ను అనుమానాస్పదంతో మహబూబ్‌నగర్ ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారులు మరియు కొల్లాపూర్ ఎక్సైజ్ అధికారులు ఆకస్మిక తనకి చేసినట్లు కొల్లాపూం ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ తనిఖీలలో సింధు వైన్స్ సిబ్బంది ఫుల్ బాటిళ్లలో సగం వరకు తీసి వాటిలో నీటిని కలిపి ఎక్కువ లాభానికి అమ్ముతున్నట్లు ఆయన తెలిపారు. ఈతనిఖీలలో రాయల్ స్టాకు ఆఫ్ బాటిల్లు 60, 25 బాటిల్లు లిక్కర్, 12 బాటిల్లు ఫుల్ బాటిలను మొత్తం 97 మద్యం బాటిలను స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

దుర్గామాత కమిటీ ఎన్నిక

వదర : మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుర్గామాత కమిటీ అధ్యక్షులుగా తగుల రమేష్ యాదవ్, ఉపాధ్యక్షులు సోమిడి మహేష్, ప్రవీణ్ విలేఖరి, తిరుపతయ్య, ఎడమ శివ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎడమ సతీష్ యాదవ్, చెక్క ఆంజనేయులు, కోశాధికారి గా అయోధ్య, కార్యదర్శులుగా కనుకటి అనిల్, ఏడుపుల రాకేష్, బీనామోని కాటంరాజు, కార్యవర్గ సభ్యులుగా సచిన్, అంజి, అజయ్, గౌరవ అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ నల్లపోతుల ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీలు ఎల్లమ్మ శ్రీను, సునీత శ్రీను, ముత్యాలు, రామలింగయ్య యాదవ్, జగపతి రాజు, ఎల్లయ్య, వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ,

టీఆర్ఎస్‌లోకి గౌడ కులస్తులు చేరిక

నవ తెలంగాణ- బిజినేపల్లి

మండలం,లింగసనిపల్లి గ్రామ గౌడ్ కులస్తులు అందరూ మర్రి జనార్దన్ రెడ్డి , ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, లింగసనిపల్లి గ్రామ టీఆర్ఎస్ ,నాయకులు చెంచిట్టి శ్రీనివాస్, పిట్టల సుధాకర్ ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లోకి పెద్ద నాగేంద్రం గౌడ్, యాదయ్య గౌడ్, పెద్ద వెంకటయ్య గౌడ్, చిన్న నాగేద్రం గౌడ్, . చంద్రయ్య గౌడ్, రాములు గౌడ్, .వినోదు గౌడ్, .చిన్న వెంకటయ్య గౌడ్, సత్యన్న గౌడ్, . ఆనందు గౌడ్, నాగేంద్రం గౌడ్, చంద్రయ్య గౌడ్, రమేష్ గౌడ్, శివయ్య గౌడ్, భూపతి గౌడ్, గోపాల్ గౌడ్, శంకర్ గౌడ్, రామకృష్ణ గౌడ్ , సురేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, పురుషోత్తం గౌడ్ చేరారు.

కల్వకుర్తిలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్



కల్వకుర్తి పట్టణంలో 10 రోజులపాటు నిత్య పూజలు అందుకున్న వినాయకులు ఈరోజు నిమజ్జనం అయ్యారు. పట్టణంలో కొలువుదీరిన గణనాథులను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు వినాయక మండపం నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి కోలాటం పాటలు డీజే డాన్సులతో వినాయకులను తరలించారు. పట్టణ ప్రజలు వినాయక నిమజ్జనాన్ని ఆసక్తిగా తిలకించారు. పలుచోట్ల వినాయక మండపం నిర్వాహకులు ప్రజలకు ప్రసాదం, ఫలహారం అందజేశారు.

గణేష్ లడ్డూ వేలంలో మహిళ మృతి

నవతెలంగాణ -బల్మూరు

గణేష్ నిమజ్జనానికి ముందు లడ్డు వేలంలో అపశృతి చోటుచేసుకుంది. అకస్మాత్తుగా కుప్పకూలి మహిళ మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. ఇందుకు సంబంధించి వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన సుధపాక రేణమ్మ (40) అనే మహిళ ఇంటి ముందున్న గణేష్ వద్ద మంగళవారం రాత్రి సమయంలో లడ్డు వేలం పాటలో ఉత్సాహంగా పాల్గొని లడ్డు వేలంపాట దక్కించుకున్నది. లడ్డు వేలంపాట అయిపోయిన వెంబడే అకస్మాత్తుగా కుప్పకూలిపడి అక్కడికక్కడే చనిపోయిందని అక్కడే ఉండి చూసిన వారు కుటుంబ సభ్యులు తెలిపారు . ప్రభుత్వ ఆసుపత్రికి అచ్చంపేటకు తీసుకువెళ్లిన ఫలితం లేదని పంపించారని తెలిపారు. భర్త రామస్వామి గత రెండు రోజుల క్రితం హైదరాబాదు వెళ్లి విషయం తెలియడంతో రాత్రి వచ్చినట్లు తెలిపారు. మంత్రాలకి ముగ్గురు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాధిత కుటుంబానికి పరామర్శించి ఓదార్పు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - తాడూరు

మృతిని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యార రమేష్ తారూరు మండల కేంద్రంలోని వెన్నుపోతుల చిన్న జంగయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యార రమేష్ కుటుంబాన్ని పరామర్శించి 8000 ఆర్థిక సహాయం అందించారు అన్ని విధాలుగా కుటుంబాన్ని ఆదుకుంటామని బిఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కలిగించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం మాసన్న పర్వతాలు నాయకులు శేఖర్ చింత సత్తి ఎర్రోళ్ల రాజు మహేందర్ పరశురాములు మల్లేష్ కాశి విశ్వనాథ్ శ్రీను తదితరులున్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకోవాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని ఐ డీ ఓ సీలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969లో తొలి దశ పోరాటం లోనే కీలక పాత్రా పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన యోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి, సమావేశాలు ఏర్పాటుకు తన ఆస్తులు మొత్తం దానం చేసిన త్యాగశీలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల సేవలను గుర్తించి అనేక కార్యక్రమాలను అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్,బీసీ సంక్షేమ శాఖాధికారి శ్వేత ప్రియదర్శిని, జిల్లా అధికారులు, ఏట బద్రప్ప , పద్మ శాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



జోగులాంబ గద్వాల : జిల్లాలో ప్రజల సౌకర్యార్థం న్యాయవ్యవస్థకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు. బుధవారం జిల్లాలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ను కేఎల్ఐ అతిథి గృహంలో కలెక్టర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె. కుషాతో కలిసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కోర్టు భవనంలోకి ప్రవేశించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ న్యాయవాదులకు, ప్రజల సౌలభ్యంకు సముదాయం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి పౌరునికి న్యాయం అందించాలనే ప్రధాన ఉద్దేశ్యంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి అన్నీ రోజ్ క్రిస్టియన్, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంటా కవితా, అదనపు సీనియర్ సివిల్ జడ్జి గుబ్బ ప్రభాకర్, జూనియర్ సివిల్ జడ్జి ఉదయ్ నాయక్, అడిషనల్ ఎస్పీ రవి, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖరరెడ్డి, ఆదిమాల్లా రెడ్డి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్లకు స్వయం ఉపాధి ..

సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో ట్రాన్స్ జెండర్లు స్వయం ఉపాధి పొందాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం ఐడీ ఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ట్రాన్స్ జెండర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో 9 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని, వారికి ఓటు హక్కు ఉందా, ఆదార్ కార్డు ఉందా , మీరు ఎన్ని సంవత్సరాల నుంచి ఇక్కడ ఉన్నారని వారి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫాం - 6 ద్వారా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఆదార్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 9 మందిలో ముగ్గురికీ మాత్రమే ఓటు హక్కు ఉన్నదని తెలిపారు. మిగతా 6 మందికి ఓటు హక్కు ఫారం- 6 లో నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌కు సూచించారు. హమాలీ కాలనీలో ఉంటున్నామని వారు కలెక్టర్‌కు తెలుపగా ఆరు మాసాలపాటు ఎక్కడ ఉంటే అదే అడ్రస్‌తో వారి ఆధార్ , ఓటు హక్కు నమోదు చేయాలన్నారు. వారిలో ఇద్దరు కర్నూలు నుంచి వస్తున్నారని, వారికి ఏపీ నుంచి తెలంగాణకు ఏపిక్ కార్డులను మార్పించాలన్నారు. ఎన్ని సంవత్సరాల నుండి ఉంటున్నారని, మీరు జీవనాధారం ఏమిటని కలెక్టర్ అడగగా యాచక వృత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ యాచకవృతిని విడనాడి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం రూ.50వేల నుండి రూ. 1 లక్ష వరకు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని జీవించాలని సూచించారు. ఆధార్ కార్డు ఉన్నట్లయితే ఐ డీ కార్డు, స్వయం ఉపాధి కోసం ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, శిశుసంక్షేమ అధికారి ముసాయిదా బేగం, డీఎస్ఓ రేవతి, హెూప్ సంస్థ శేఖర్ , లక్ష్మీనారాయణ , ట్రాన్స్ జెండర్లు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ పోస్టులు పెంచాలని ర్యాలీ



జోగులాంబ గద్వాల : డీఎస్సీ పోస్టులు పెంచాలని నిరుద్యోగులు బుధవారం నిరసన ర్యాలీ చేపట్టారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ వేయాలని నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన 13,086 వేల పోస్టులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదోన్నతుల ద్వారా ఏర్పడే ఖాళీలను కూడా ఈ డీఎస్సీ లోనే కలపాలన్నారు. పరీక్ష సమయం ఆరు నెలలు పెంచాలని బీఈడీ, డీ ఈ డీ అభ్యర్థులు కలెక్టర్ వల్లూరు క్రాంతికి, డీఈఓకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనిత, ప్రియాంక, ఝాన్సీ, రవికుమార్, జనార్దన్, వినయ్, శ్రీనివాస్, సుధాకర్, మనోజ్, నరసింహ, ఆలీబాబా, విజయ్, ఈదన్న మొదలగువారు డీఈడీ, బీఈడీ అభ్యర్థులు పాల్గొన్నారు.

అన్ని పార్టీల నాయకులు సహకరించాలి

- ఆర్డీవో చంద్రకళ



ఉండవల్లి : అల్లంపూర్ నియోజకవర్గం లోని ఓటర్ నమోదుకు అన్ని పార్టీల నాయకులు సహకరించాలని జోగులాంబ గద్వాల జిల్లా ఆర్డీవో చంద్రకళ అన్నారు. బుధవారం అలంపూర్ చౌరస్తాలో వ్యవసాయ మార్కెట్ యార్డులో పార్టీ నాయకులు, అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అక్టోబర్ 4 నాటికి సంపూర్ణ ఓటర్ జాబితా విడుదలవుతుందని, ఓటర్లుగా నమోదు చేసుకోని వారు నమోదు చేసుకోవడానికి చివరి అవకాశం అన్నారు. 1- 10 - 2023 నాటికి 18 సంవత్సరాల నిండిన యువతీ,యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల్లోని తహసీల్దార్లు , రెవెన్యూ సిబ్బంది , కాంగ్రెస్ , బీజేపీ, టీడీపీ, బీఆర్ఎస్‌లతో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల నిరసన



జోగులాంబ గద్వాల : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంగనవాడీ టీచర్లకు ఆయాలకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేల రూపాయలు ఇవ్వాలని. రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రూ. 10 లక్షలు , ఆయాకు ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని, ప్రమాద , ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని కోరారు. 15వ రోజు సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ , నర్మద, ఫరీదా , సలోమి , అరుణ్ జ్యోతి , శిరీష , ఈశ్వరమ్మ , సోమేశ్వరి, శాంతమ్మ , పుష్ప, సుమలత తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే దంపతులు జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి
- బీఆర్ఎస్‌కి మద్దతు తెలిపిన మహిళా సంఘం , ఆర్పీలు





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే దంపతులు జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి నేతృత్వంలో గద్వాల టౌన్ లోని ఆర్పీలు మహిళాలోకం వచ్చి సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మా సంపూర్ణ మద్దతు తెలిపిన పార్టీకి అండగా ఉంటాం అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తి లేకుండా నేరుగా లబ్ధిదారులకు లబ్ధి పొందే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని, అదేవిధంగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పార్టీలకతీతంగా అందరికీ ఈ సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రతి ఒక్కరి అభివృద్ధిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నేతృత్వంలో కొనసాగడం జరుగుతుంది అని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్పీలకు కొన్ని సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగింది వెంటనే వాటిని పరిష్కరించి అదేవిధంగా మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిశీలించడం జరుగుతుందన్నారు.అన్ని విధాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరొక్కసారి సీఎం కేసీ ఆర్‌ని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఆర్పీలు తమ సమస్యలను ఎమ్మెల్యే త్వంగా మంత్రి దృష్టి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిశీలిస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ గత పాలకులు మహిళలను చిన్నచూపు చూసేవారని,మహిళలకు ఎలాంటి పథకా లను సంక్షేమ పథకాలను ప్రవేశపెట్ట లేదన్నారు.నేడు సీఎం కేసీఆర్ నేతృ త్వంలో మహిళల సంక్షేమం కోసం కేసీఆర్ పెద్దపీట వేయడం జరిగిందని, మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేయడం జరిగిందన్నారు. కళ్యాణ లక్ష్మి షాదీ, ముబారక్, కేసీఆర్ కిట్టు , మహిళల రక్షణకు షీ టీం లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మగ పిల్లలతో పాటు ఆడపిల్లలు కూడా చదువుకోవాలని బాలికల గురుకుల, కస్తూర్బా పాఠశాలలను, కళాశాలలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో రాణించాలని రాజకీయంలో కూడా మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలు మరొక్కసారి సీఎం కేసీఆర్‌ని , గద్వాల ఎమ్మెల్యేని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బి.యస్ కేశవ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, ఆర్పీ సంఘం అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం గద్వాల టౌన్ లోని వివిధ వార్డ్ లకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే,ఛైర్మన్ చేతుల మీదుగా 119 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలను తెలుసుకొని ఆడపిల్లలకు పెళ్లి చేయడానికి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ రూపంలో వారికి అండగా నిలిచా రన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో ఆసరా పింఛన్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతు బంధు రైతు బీమా, 24 గంటల కరెంటు సబ్సిడీ ఫర్టిలైజర్, మిషన్ భగీరథ మిషన్ కాకతీయ అదే విధంగా గ్రామాల అభివృద్ధికి పల్లె ప్రగతిలో భాగ ంగా డంపింగ్ యాడ్‌లు పల్లె ప్రకృతి వనం వైకుంఠ ధాములు రైతు వేదిక ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచడానికి ఒక టాక్టర్ స్వీకరించడానికి ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. హరిత హారం కార్యక్రమం లో భాగంగా గ్రామంలో మొక్కలు నాటడం జరిగిం దన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అండ గా నిలుస్తూ పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమా నికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ప్రజలు లబ్ధి పొందే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. బీసీ కులవృత్తులు చేసుకునే వారికి జీవనోపాధికి లక్ష రూపా యలు అందించిన ఏకైక ప్రభు త్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. మైనార్టీలకు లక్ష రూపాయలు, దళితులకు దళిత బంధు పథకం కిందరూ. 10 లక్షలు, ఇంటి స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పథకం కింద రూ. 3 లక్షలు అందిస్తున్నట్లు పేర్కొ న్నారు. గద్వాల పట్టణం భవిష్యత్‌లో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బీ.ఎస్ కేశవ్, ఉమ్మ డి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు లక్ష్మి , మురళి, నాగిరెడ్డి, శ్రీను, నరహరి గౌడ్, మహేష్ ,దౌలు, కృష్ణ, శ్రీమన్నారాయణ, నాగరాజు ,కో ఆప్షన్ మెం బర్, గద్వాల పట్టణ అధ్యక్షులు గోవిందు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, రమేష్ నాయుడు, కోడిగుడ్ల సలాం కోటేష్ ,నాగులు యాదవ్, రామకృష్ణ శెట్టి, రంజిత్, జనార్దన్ రెడ్డి, రిజ్వాన్, కమ్మరి రాము, ధర్మ నాయుడు, మోబిన్ , మధు , గంట రమేష్,పవన్ యాదవ్, ఫయాజ్, వీరేష్ , వెంకటేష్ , పరుశురాముడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా చెక్కులందజేత ..

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ధరూర్ మండలంలోని ఉప్పేర్‌కు చెందిన రైతు స్వాములు మరణించారు వారి కుటుంబ సభ్యులకు భార్య రాధమ్మ కు ప్రభుత్వం తరపున గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా రైతు బీమా కింద మంజూరైన రూ.5 లక్షల చెక్కును అందజేశారు. ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు మండలం ఎంపీపీ విజయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, హనుమంత్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

అక్టోబర్ 5న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళల హక్కుల రక్షణ, భద్రత, భరోసాకు అక్టోబర్ 5న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద పిలుపునిచ్చారు. గద్వాల జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయం వద్ద ఐద్వా జిల్లా కమిటీ సమావేశం నిర్వహి ంచారు .ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా నేడు మహిళా రిజర్వేషన్ 33శాతం బిల్లును ఆమో దించారని, తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికా రంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై ఆకృత్యాలు ఎక్కువయ్యాయని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా మహిళల రక్షణ కరువైందన్నారు. పార్లమెంటు వేదికగా మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు రూపొందిస్తున్నా. ఆచరణలో ప్రభుత్వాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బేటి బచావో.. బేటి పడావో అని చెప్తున్న బీజేపీ ప్రభుత్వం నేరగాళ్లకే కొమ్ము కాస్తుందన్నారు. అత్యాచా రాలకు లైంగిక వేధింపులకు పాల్పడేవారిలో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లాంటి వారే అగ్రస్థానంలో ఉన్నారన్నారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. కేరళ, తమిళనాడు ప్రభుత్వాల మాదిరిగా ప్రభుత్వ రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల సరుకులు సబ్సిడీ ధరలకు అందించాలని కోరారు. ఇంటి స్థలంలేని పేదలకు 125 గజాల భూమి ఇచ్చి ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ.10 లక్షలు, రాష్ట్రం రూ. 5 లక్షలు చెల్లిం చాలని కోరారు. మహిళా హక్కుల కోసం పోరాడుతున్న అతిపెద్ద మహిళా సంఘంగా ఐద్వా క్రియాశీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అందు లో బాగంగానే అక్టోబర్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని, ఇందుకు జిల్లా వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావా లని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు ఏమేలమ్మ మాట్లాడుతూ మహిళా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడడం కంటే వారి హక్కులను ఎలా కాలరాయాలో బీజేపీ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగి పోయిందని , నిత్యావసర సరుకుల ధరలు చుక్కలనంటాయని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలను అరి కట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. జిల్లా కమిటీ సభ్యురాలు నాగరత్నమ్మ,రేవతి ,వెంకటమ్మ గోవిందమ్మా తదితరులు పాల్గొన్నారు.



కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

జోగులాంబ గద్వాల : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన సేవలను కొనియాడారు. హైదరాబాద్‌లోని తన స్వంత గృహమైప జలదృశ్యంను తెలంగాణ రాష్ట్ర సమితికి మొదట కార్యాలయంగా కేటాయించారని తెలిపారు. జలదృశ్యంను దానం చేసి బీఆర్ఎస్ కార్యకలాపాలకు రూపాన్నిచ్చిన ప్రధాత మన కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు , రమేష్ నాయుడు, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేలు చెల్లించాలి

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత



జోగులాంబ గద్వాల : రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీతలు డిమాండ్ చేశారు. నిరవధిక సమ్మెలో భాగంగా మూడవరోజు గురువారం గద్వాల పీహెచ్‌సీ ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు, నిధులు , నియామకాల పేరుతో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తామని, స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానం లేకుండా చేసి అందర్నీ పర్మినెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని చెప్పి వాటికి భిన్నంగా పోరాటాల ఉద్యమాలు చేస్తున్నటువంటి వారిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హక్కులపై పోరాటం చేస్తున్న వారిపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ఇవ్వాలని అన్నారు. పోరాటం చేస్తున్న సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారంకు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగప్రమీల , పద్మ లక్ష్మి , శ్రీదేవి, పాగుంట లలిత పాల్గొన్నారు.

అక్టోబర్ 4న ఓటర్‌ల జాబితా విడుదల

- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో రేపటి తో ఫారం 6,7.8 లకు సంబంధించిన దరకస్తుల ప్రక్రియ పూర్తి అవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్తానిక తహసిల్దారు కార్యలయం నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ జిల్లా లో ఎన్నికల నియమాల ప్రకారం రేపటి తో 6,7,8 ఫారం లకు సంబంధించిన దార కస్తుల స్వీకరణ ప్రక్రియ పూర్తి అవుతుందని, అక్టోబర్ 4 వ తేది నాడు ఫైనల్ ఓటరు జాబితా జారి అవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు చెసుకున్న వారందరి దరకాస్తు లను విచారించి ఆన్లైన్ నందు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసీల్దార్ నరేందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

గట్టు: కేటిదొడ్డి మండల తాజా, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని,బీఆర్ఎస్ , బీజేపీల నుంచి గద్వాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ చేరిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. గద్వాల గడ్డపై బడుగు బలహీన వర్గాల ఆడ బిడ్డ సరితను కాంగ్రెస్ పార్టీ తరపున గెలిపించి శాసనసభకు పంపాలని పార్టీలో చేరిన నాయకులకు, కార్యకర్త లకు పిలుపునిచ్చారు. బీజేపీ గద్వాల పట్టణ 5వ కౌన్సిలర్ శారద సురేష్, కేటిదొడ్డి మండల అధ్యక్షుడు కొండాపురం సర్పంచ్ మహానంది రెడ్డి..ధరూర్ మండల మాజీ ఎంపీపీ కుమారుడు తిమ్మారెడ్డి, జమ్మిచేడు కో ఆప్షన్ మెంబర్ మరియమ్మ తిమోతి, కొండాపురం మాజీ సర్పంచ్ భీమిరెడ్డి, కొండాపురం మాజీ ఎంపీటీసీ పద్మారెడ్డి, గద్వాల మండల ముల్కలపల్లి ఎంపీటీసీ అయ్యన్న, సర్పంచ్ గీత, ఉప సర్పంచ్ జగదీష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ జమ్మన్న, మాజీ ఎంపీటీసీ నాగరాజు, ఎకే. వెంకటన్న, గుంతబాయి శ్రీనివాసులు, వెంకటాపురం మురళి, ఎం.పద్మారెడ్డి, కేటిదొడ్డి వైస్ ప్రెసిడెంట్ పాపిరెడ్డి, తిరుపతి, జం గిలప్ప, మద్దూరు యునియన్ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, శాంసుదర్, మల్లేష్, మహదేవ్, వార్డ్ మెంబర్లు బజరన్న,కృష్ణ, రాముడు, చిన్న మహబూబ్,వాల్మీకి నాయకులు మద్దిలేటి, వెంకట్రాది, మున్నెన్న, వంటల రాముడు, డబ్బా లక్ష్మణ, శ్రీనివాస రెడ్డి, కృష్ణ, ఈశ్వర్, నరసింహులు,ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, రంగన్న,వెంకటస్వామి విద్యా కమిటి చైర్మన్, యాదగిరి, పరుశ,అయ్యప్ప, నాగరాజు, కోళ నరసింహ, దేవన్న,శివ,కృష్ణ, సుందర్ రాజు, సంపత్,రాముడు, సంజీవులు,యుగేంద్ర, వడ్డె పాండు, చిన్న స్వామి, పెద్ద స్వామి, గుర్రం రాము, కావాలి నరిసింహులు, వడ్డె నంసింహ, బోయ వీరేష్, గుడిసె రంగస్వామి, కావలి రంగ స్వామితో పాటు దాదాపు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు.





కాంగ్రెస్ జెండావిష్కరణ..

తిరగబడదాం తరిమికోడదాం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చాగదొణ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సరిత కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్‌కు గ్రామంలోని పురవీధులలో ఊరేగించి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్, బీజేపీలు చేసిన అక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ.. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛన్, ఉద్యోగ అవకా శాలు తదితర సంక్షేమాలు అందించినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉంటా నని, మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గట్టు ధనలక్ష్మి కృష్ణ మూర్తి, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,గట్టు గౌడ్, మా భాషా, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్, గురుపద నాయుడు, రమేష్, వసంత్, తిరుమల గౌడ్, సుంకన్న, గోపాల్, బిమ్మన్న, మౌలాలీ, విజయ్, గుండన్న, చిన్న తిమ్మప్ప ,ఎలిస్,వివిధ గ్రామాల నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నారాయణపేట
గురువారం సెప్టెంబర్ 28, 2023 www.navatelangana.com

గణనాథుని నిమజ్జనం చేసిన ఎస్పీ



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి తొమ్మిది రోజుల పాటు నిర్విఘ్నంగా పూజలు నిర్వహించి బుధవారం ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు పట్టణ శివారులో గల కొండా రెడ్డి పల్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు శాంతి సామరస్యంగా పండుగలు నిర్వహించుకోవాలని అన్నారు.

పేట జిల్లాను పర్యటక కేంద్రంగా మారుస్తాం: కలెక్టర్



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లాలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసి పర్యాటకులు వచ్చేలా చేస్తామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా మేమెంటోలు అందజేశారు. అవార్డు అందుకున్న వారిలో లిఖిత, మీనాక్షి, మధుప్రియ, సురేఖ, జోయ ఆనం, నిదా మహీన్, నూర్జహాన్, దిల్ శాగుప్త కు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్ , అదికారులు సిపిఓ, డిడబ్లుఓ, డిబిసిడిఓ కృష్ణమచారీ,పర్యాటక శాఖ అధికారి, మరియు రషీద్ , సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి సారూ..

- మా ఇంటికి దారేది..?
- మా స్థలం మాకు ఇప్పించండి.
- కబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవు.. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి.



నవతెలంగాణ - ఊరుకొండ

మేము కష్టపడి నిర్మించుకున్న ఇంటికి దారి లేదు.. గత 32 సంవత్సరాల క్రితం 1992 మార్చి 7న డబ్బులు పెట్టి రెండు అర్రల ఖాళీ స్థలం కొనుగోలు చేశామని కొందరు అక్రమంగా వారి స్వప్రయోజనాల కోసం బస్ షెల్టర్ నిర్మించడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామానికి చెందిన బాధితులు వడ్డేమాన్ బక్కయ్య మల్లమ్మ వడ్డేమాన్ పెద్ద బాలయ్య పద్మమ్మ వడ్డేమాన్ చిన్న బాలయ్య లక్ష్మమ్మలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ పెద్దలు.. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తమకు తగిన న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. గత 1992లో ఇదే గ్రామానికి చెందిన బండి జంగయ్య దగ్గర 2400 చెల్లించి రెండు అర్రల ఖాళీ స్థలం కొనుగోలు చేసినట్లు సంబంధిత పత్రాలను వారు బహిరంగంగా చూపించారు. మా స్థలంలో బస్సు సెంటర్ నిర్మించిన మాకు బాధ లేదు కానీ మా ఇంటికి ఐదు ఫీట్ల దారి ఏర్పాటు చేసేలా చూడాలని బాధిత కుటుంబ సభ్యులు సంబంధిత అధికారులను వేడుకున్నారు.

ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము.
- గ్రామ సర్పంచ్ దండోత్కర్ అనితనాగోజీ.

ఊరుకోండపేట గ్రామంలో గ్రామ పంచాయతీకి సంబందించిన ప్రభుత్వ స్థలాలను ఇదే గ్రామానికి చెందిన సాటు పార్వతమ్మ మరియు వడ్డెమాన్ చిన్న బాలయ్యలు ప్రభుత్వ మరియు బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలను గ్రామపంచాయతీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అనుమతులు లేకుండా అక్రమంగా గోడలు నిర్మించి కబ్జా చేసినారు ఇట్టి అక్రమ నిర్మాణాలను రెండు రోజుల్లో తీసివేయాలని సూచించారు. అక్రమ నిర్మాణాలను తొలగించని యెడల అక్రమంగా నిర్మించిన వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని గ్రామ సర్పంచ్ దండోత్కర్ అనితనాగోజీ మరియు పాలక మండలి సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం లు హెచ్చరించారు. కబ్జాలకు గురైన ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్న గ్రామ ఉప సర్పంచ్ బోల్గం బచ్చమ్మ పాపయ్య గౌడ్, వార్డు సభ్యులు రేపని శ్రీనివాస్, అజాహర్, ఖాజభాను బేగం, కప్పెర వెంకటమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ - తెలకపల్లి

మండలంలోని వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు బుధవారం మండల ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో భాజాప జిల్లా ఉపాధ్యక్షులు ఎత్తపు రవి, మండల ఉపాధ్యక్షులు రాజేష్ గౌడ్, మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు వెంకటేష్, బీసీ సేల్ ఉపాధ్యక్షులు రాము, వార్డు సభ్యులు గౌతం, అశోక్ ,నాగేందర్, శోభన్ , నాగేష్ ఎండి సుల్తాన్ సంజయ్ రాజు మణికంఠ కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్ తదితర ముఖ్య నాయకులతోపాటు వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఆర్ రమేష్, ఉప సర్పంచ్ ఆర్ కృష్ణ, టౌన్ అధ్యక్షులు బి సత్యం తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల నిఘా నీడలో గణేష్ నిమజ్జనం: ఎస్పీ



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

వినాయక నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని నారాయణపేట జిల్లాలో మొత్తం 120 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని సీసీ కెమెరాల నిఘా నీడలో నిమజ్జన మహోత్సవం జరుగుతుందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో గణేష్ నిమజ్జనానికి సుమారు 200 మంది పోలీసు అధికారులు సిబంది,2 టి ఎస్ ఎస్ పి ప్లాటూన్స్ తో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గణేష్ నిమజ్జనం కోసం కొండా రెడ్డి పల్లి చెరువు దగ్గర పోలీసు బందోబస్తు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ , ఆర్ అండ్ బి, వైద్య, విద్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

జిల్లా మార్కెట్ డైరెక్టర్ గా కొత్త వెంకటేష్

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నాగర్ కర్నూల్ జిల్లా మార్కెట్ డైరెక్టర్ గా తిమ్మాజీపేట మండల కేంద్రానికి చెందిన కొత్త వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో బుధవారం అయన ప్రమాణస్వీకారం చేశారు. జిల్లా మార్కెట్ డైరెక్టర్ గా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో సాయంత్రం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

ఆశలకు ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలి



ఊట్కూర్ : ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని సిఐటియు జిల్లా కన్వీనర్ గోవిందరాజ్ అన్నారు నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని కోరుతూ కర్ని పీహెచ్సీ ముందు ఆశ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం పీహెచ్సీ కర్ని పిహెచ్సి డాక్టర్ అందజేశారు ఆశా యూనియన్ నాయకులు గోవిందమ్మ, ఇందిరా, స్వప్నయశోద ,పార్వతమ్మ,పద్మఅనిత, కాల్ అమ్మ అమ్మవెంకటమ్ రస్వాతి, కె లక్ష్మి, జెరీనా ఆశలు పాల్గొన్నారు

కొల్లాపూర్ : ఆశా వర్కర్లకు ఫిక్స్ డు వేతనం 18 వేల రూపా యలు ఇవ్వాలి. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ పెంట్లవెల్లిమండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు సిఐటి యుఆధ్వర్యంలో బుధవారం ఆశాలతో కలిసి ధర్నా చేసి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ చంద్రశేఖర్ కి ఇచ్చారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా నాయకురాలు శ్రీదేవి, శివ లీల, చెన్నమ్మ, ఒకలా దేవి, గీత, దీప అరుణ, మహాలక్ష్మిల పాల్గొన్నారు

ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

తెలంగాణ గర్వించే బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ స్వాతంత్ర్య సమయయోధుడు , బడుగు,బలహీన వర్గాల స్పూర్తిప్రదాత కొండలక్ష్మణ్ బాపూజి సేవలు స్మరించుకుంటు ఆయన సేవలను భావితరాలకు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించదగ్గ గోప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో విరోచితంగా కృషిచేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం గోప్ప విషయమని అన్నారు. తెలంగాణ కోసం పోరాడిన మహనీయులను స్మరించుంటు కొండాలక్ష్మణ్ బాపూజి, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య ల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. తెలంగాణ గర్వించదగ్గ గొప్పవ్యక్తి, పదవులు ముఖ్యంకాదు తెలంగాణ ఆవిర్భావమే ముఖ్యమని, నా కొసం కాదు రేపటి భావితరం గోప్పగా జీవించాలని మంత్రిపదవిని తృణపాయంగా వదులుకున్న మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజి అని అన్నారు. 91ఎళ్ల వయస్సులో తీవ్రమైన చలిలో డిల్లీలో తెలంగాణ ఆవిర్భావం కొరకు కొండాలక్ష్మణ్ బాపూజి పోరాటం చేశారని గుర్తుచేసారు. మలి దశ ఉద్యమంలో కూడా ఆయన పాల్గోని, తెలంగాణ ఆవిర్భావాన్ని కూడా చూడకుండానే స్వర్గస్తులయ్యారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావం కొరకు విరోచితంగా కృషిచేసిన ఆయనకు సముచిత గౌరవాన్ని అందించేదిశగా పని చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రామచందర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కృష్ణమాచారి, కుల సంఘాల నాయకులు,తహసీల్దార్ రాణా ప్రతాప్, సి.పి.ఓ. డి.డబ్లు.ఓ., డిపిఆర్ఓ రషీద్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

పెద్దకొత్తపల్లి : బడుగు బలహీన వర్గాల స్పూర్తి దాత స్వరాష్ట్రం కోసం తపించిన తొలితరం ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ అని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. బుధవారం మండల స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాబుజి జయంతి సందర్భంగా చిత్రపటానికి ఆయన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ కారుడు,నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, మాజీ మంత్రి వర్యులు తొలితరం తెలంగాణ వాదిఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీలు, డి. రవి కుమార్,శశికళ శివశంకర్ , ఎంపీడీఓ కృష్ణయ్య , గ్రామపంచాయతీ సెక్రటరీ నాగ శేషు, మండల సెక్రటరీలు,కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ -ఊట్కూర్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలకు రిటైర్మెంట్ కల్పించాలని కనీసం వేతనం 26000 ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్ డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు బుధవారం మఖ్తల్ పట్టణంలో అంగన్వాడీలు చేస్తున్న 17 వరోజు సమ్మె రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత 48 సంవత్సరాల నుండి ఐసిడిఎస్ లో తెలంగాణ రాష్ట్రంలో 70000 మంది అంగన్వాడి ఉద్యోగులు చాలీచాలని వేతనాలు తీసుకుంటూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు. వీరిని రాష్ట్ర ప్రభుత్వం కట్టు బానిసల్ల వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమ దోపిడికి గురి చేస్తుందని. వీరందరినీ షరతులు లేకుండా పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో , సిఐటియు జిల్లా నాయకులు గోవింద్ రాజ్ ప్రసన్న, శివకుమారి,ఆశమ్మ, సునీత,మల్లమ్మ,మంజుల, అంగన్వాడీలు విజయలక్ష్మి మంజుల , గిరిజ, జమున, విజయలక్ష్మి, సుశీల, భారతమ్మ, లక్ష్మీదేవి, సునంద, కళావతి, అనిత, సునీతనర్సింగమ్మ సుజాత, అనిత , అనురాధ , రాజేశ్వరి, రాధిక. భాగ్యలక్ష్మి, సునీత, గిరిజ , వాయిదా బేగంవెంకటమ్మ. ఉమాదేవి మణెమ్మ, శ్రీలత తిరుపతమ్మ , ప్రమీల , పద్మ , విజయలక్ష్మి పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ :సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కూడా అంగన్వాడీలకు గ్రాట్యుటీ అమలు చేయకపోవడం తెలంగాణ పాలకుల దౌర్భాగ్యమే అని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రామా రెడ్డి విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్కు దగ్గర 17వ రోజు అంగన్వాడి సమ్మె కొనసాగింది. సమ్మే శిబిరంలో హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి పాల్గొని మద్దతు తెలిపారు అంగన్వాడి యూనియన్ నాయకులు పద్మ ,సావిత్రి, ఇందిర, సువర్ణ, అనిత తదితలతో పాటు రెండు వందల మంది అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అంగన్వాడీల సమస్యల పరిష్కారం చెయ్యకపోవడం దుర్మార్గమైన చర్య. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ సిఐటియు . పెంట్లవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గరఅంగన్వాడీల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారు మాట్లాడారు. అంగన్వాడీల సమ్మె బుధవారంతో 17వ రోజుకు చేరుకుంది. అంగన్వాడిలో సమ్మె చేస్తుంటే ఆ సమస్యలను పరిష్కారం చేయకపోవడం దురదృష్టకరమన్నారు.కార్యక్రమంలో అంగన్వాడి సెక్టార్ కార్యదర్శి రమాదేవి, గోవిందమ్మ, పద్మ, వెంకటమ్మ, నాగలక్ష్మి, కృష్ణవేణి, మండలంలోని టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని చిన్న పొర్ల ఊట్కూర్ గ్రామాలలో వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీలు కే సత్యనారాయణ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం బందోబస్తును గట్టిగా నిర్వహించారు. డీఎస్పీలు ఎప్పటికప్పుడు పరివేక్షించారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కోటకొండలో వినాయకునికి ఎస్పీ ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

కోటకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమానికి ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత తొమ్మిది రోజులు నిర్విరామంగ పూజలు అందుకున్న గణపతి విగ్రహాలు ఈరోజు నిమజ్జనానికి వెళుతున్న సందర్భంగా ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిసిఐ శ్రీకాంత్ రెడ్డి, రూరల్ ఎస్సై జయ ప్రసాద్, బీజేపీ నాయకులు పి.శ్రీనివాసులు, పగడాకుల బాలస్వామి, కోటకొండ గ్రామ పెద్దలు, ప్రజలు, యువత మొదలగువారు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి మళ్లీ ఓటు వేస్తే అన్ని కట్..! : ఎమ్మెల్యే

తిమ్మాజిపేట : కాంగ్రెస్ పార్టీకి మళ్లీ ఓటు వేస్తే అన్ని కట్అవుతాయని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. పదేళ్ల ప్రజాప్రస్థానం మర్రి అన్న పాదయాత్రలో భాగంగా తిమ్మాజిపేట మండలంలో బుధవారం ఆర్పి తాండ హనుమాన్ తండా ఇప్పలపల్లి మొన్ననే తండా హేమ్ల నాయక్ తండా మరికల్ గ్రామాలలో కొనసాగింది. మహిళలు బోనం కొండలతో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ భారతదేశంలో అత్యధికంగా పంటలు పండే ఏకైక రాష్ట్రం అని తెలంగాణ రాష్ట్రం 9 సంవత్సరాల లో పూర్తి చేయగలిగింది అన్నారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదు నీళ్ల లేక కరెంటు లేక విత్తనాలు లేక ఎరువులు లేక మొన్న భూమి ఉన్న ఊరును వున్న కుటుంబలను వదిలేసి దేశాలు పోయిన రోజులు ఉన్నాయి. . కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్ విండో అధ్యక్షులు జక్కా రఘునందన్ రెడ్డి ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి జడ్పిటిసి దయాకర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ రైతు సమితి అధ్యక్షుడు వెంకటస్వామి పార్టీ కార్యదర్శి జైపాల్ రెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలి

నవ తెలంగాణ - నారాయణపేట టౌన్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గా ఓటు వేయాలని నారాయణపేట జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి అన్నారు. బుధవారం నారాయణపేట ఆర్టీసీ బస్సు డిపో ముందు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ కండక్టర్లు డ్రైవర్లు వారి కుటుంబాలు ఇతర యువతీ యువకులకు ఓటర్ నమోదు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తో పాటు డ్రైవర్లు, కండక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజానికి మంచినీరే ప్రధానం :,సామాజికవేత్త షఫీ

నవ తెలంగాణ- కందనూలు



ఆరోగ్యకరమైన సమాజానికి మనం తాగే నీరే ప్రధాన భూమిక వహిస్తుందని ప్రముఖ సామాజికవేత్త, "నేను సైతం సమాజం కోసం" సంస్థ వ్యవస్థాపకులు షఫీ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మహమ్మద్ ఫక్రుద్దీన్ సారాధ్యంలో జిల్లా సీపీఐ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఏనాజిక్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు... ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన మేరకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఎలాంటి రోగాలకు ఆస్కారం లేని నీటినే వాడాలని ఆయన సూచించారు. ఏనాజిక్ గ్లోబల్ లీడర్ ప్రకాష్ శాస్త్రి, మున్సిపల్ చైర్ పర్సన్ కల్పన, కౌన్సిలర్ సుమలత, లయన్స్ క్లబ్ గవర్నర్ రాధాకృష్ణ ,సుధాకర్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర నాయకులు ఆనంద్ జి,జిల్లా కార్యదర్శి బాల్ నర్సింహ,అబ్దుల్లా ఖాన్ , సయ్యద్ రఫీ యొద్దిన్,కరణ్ లాల్ పాల్గొన్నారు.

అన్నదానంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి..

నవ తెలంగాణ వెల్దండ



వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తండా లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురు వారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఘననాథుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, తరుణ్ స్వామి , మాజీ సర్పంచులు లాలు నాయక్, రామచంద్రయ్య , ఉపసర్పంచ్ రాజు, భీముడు, గిరిజన సంఘం నాయకులు పంతుల నాయక్, లాలు నాయక్, లోక్య, రవి, జయరామ్, రాజు,నర్సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారీ వారి పాట ఉల్లా - పల్టా

- రసాభసాగా మున్సిపాలిటీ పశువుల సంత వేలం పాట
- గత వేలం కంటే తక్కువ పాటతో మొదలు
- ముందే కుమ్ముక్కైన టెండర్‌దారులు
- టెండర్ ప్రక్రియను బహిష్కరించిన వార్డు కౌన్సిలర్ గౌరీశంకర్



నవ తెలంగాణా - అచ్చంపేట రూరల్

అచ్చంపేట పురపాలిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు పురపాలిక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ్మా గౌడ్ ఆధ్యక్షతన నిర్వహించిన పశువుల సంత త్రైబజార్ వేలము ప్రక్రియ ఆశించిన స్థాయిలో ధర పలుకలేదని, దీనంతటికి ప్రధాన కారణం వేలం పాటలో పాల్గొన్న వారంత ముందుగానే సిండికేట్ అయ్యి మున్సిపాలిటీ ఆధాయానికి గండి కొట్టారనేది బహిరంగ రహస్యమైంది. పశువుల సంత వేలాన్ని ఎడమ శ్రీనివాసులు గత వేలం పాట కంటే అత్యంత స్వల్పంగా అంటే కేవలం 25 వేల రూపాయల స్వల్ప ఆధికానికి అంటే 10 లక్షల 25 వేల రూపాయాలకే వేలాన్ని దక్కించుకున్నారు. సిండికేట్ అయ్యిన గుత్తేదారులు టెండర్ ప్రక్రియను ముందుకు సాగకుండా చేయడంతో మున్సిపల్ ఛైర్మన్, కమీషనర్, కౌన్సిలర్లు నిస్సహాయంగా చూస్తుండుకు పోవడమే తప్ప మరే గత్యంతరం లేని పరిస్థితి నెలకొన్నది. ఈ టెండర్‌కు పూర్వపు వేలం 10 లక్షల 25 వేలు, ఇంతకంటే ఎక్కువధరకే వేలం పాట మొదలెట్టాల్సింది కాగా బుధవారం నాటి పాట 9 లక్షల వేలం పాటతో మొదల్కై 10.50 లక్షల పాటతోనే అంటే కేవలం 25 వేల అత్యంత స్వల్ప పాటకే ముగిసి పలు అనుమానాలకు కేంద్రమైంది. మున్ముందు జరిగే వేలంపాటలలో ఇదే పునరావృత్తమైతే మున్సిపాలిటీ ఆదాయానికి గండి పడే అవకాశముందని పలువురు ఆరోపిస్తున్నారు.

వేలం పాటను బహిష్కరిస్తున్నాము
గౌరీ శంకర్, వార్డు కౌన్సిలర్

బుధవారం నాడు నిర్వహించిన పశువుల సంత వేలం పాటను బహిష్కరిస్తున్నాము. మున్సిపల్ కమీషనర్ శ్రీహరిరాజు సమయానుసారంగా వేలం పాటను నడుపకుండా మరియు అస్తవ్యస్తంగా నిర్వహించారు.

ఆరోపణల్లో వాస్తవం లేదు
శ్రీహరి రాజు, మున్సిపల్ కమీషనర్

వార్డు కౌన్సిలర్ గౌరీశంకర్ ఆరోపణల్లో నిజం లేదు. టెండర్ ప్రక్రియకు ముగింపుకు సమయా భావం అంటూ ఉండదు. వేలంలో పాల్గొన్న వారు ఆలస్యంగా రావడం వల్ల ప్రక్రియ కాస్తా ఆలస్యంగా మొదల్కైంది. ఫలానా సమయానికే ముగించాలనడం సబబు కాదు.

నాకు న్యాయం చేయండి : దగ్గు సతీష్

గతంలో నేను అచ్చంపేట మున్సిపల్ పరిధిలోని పశువులు మరియు గొర్రెల వేలాన్ని 24 లక్షల రూపాయలకు దక్కించుకొని 4 లక్షల రూపాయలకు చెక్కులు మరియు డి.డి.ల రూపంలో ఇరవై లక్షలు మొత్తం 24 లక్షల రూపాయలను మున్సిపాలిటీ వారికి ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు నాకు అట్టి వేలంకు సంబంధించిన టెండర్‌ను అగ్రిమెంట్ చేయలేదని మరియు సంతను చూపించలేదని, అంతేకాకుండా నాకు ఎలాంటి నోటీసు కూడా ఇవ్వకుండా బుధవారం నాడు మున్సిపాలిటీ వారు సంత వేలం పాటను నిర్వంహించడం ఎంతవరకు సబబని ఆవేదన వెళ్లిబుచ్చుతూ తనకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

తపాల శాఖ ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరా దేశ్

నారాయణపేట టౌన్ : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేరి మట్టి మేరా దేశ్ కార్యక్రమం నారా యణపేట మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో స్వతంత్ర సమరయోధులు అయినటువంటి తేలి సిద్ధప్ప ఇంటిని బుధవారం తపాల శాఖ అధికారులు అలీ సందర్శించి వారి కుటుంబ సభ్యులను షాలువాతో ఘనంగా సత్కరించి పూల బొకేను అందించారు. ఈ సందర్భంగా వారి ఇంటినుండి మట్టిని సేకరించారు.ఈ కార్యక్రమంలో తేలి సిద్ధప్ప ముని మనుమడు దేవేంద్రప్ప మరియు వారి కుటుంబ సభ్యులతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎస్పీ అలీ, బిపియం బసిరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ కాశినాథ్, అవుసలి హనుమంతు,వెంకట్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ ఎమ్మెల్యే



కొల్లాపూర్ : మైనారిటీ సంక్షేమ శాఖ అద్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బుధవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధ్వర్యంలో కొల్లాపూర్ నియోజకవర్గం కోడేర్ ,కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాలకు చెందిన 67 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు కూడా స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు ఉన్నత స్థితిలోకి ఎదగాలని స్వశక్తి తో రాణించాలని..వృత్తి నైపుణ్యతను పెంచుకొని ఆర్థికంగా రాణించి మహిళ సాధికారతను సాధించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళ లబ్ధిదారులు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించిన యూత్ కాంగ్రెస్ నాయకులు.





నవతెలంగాణ- అచ్చంపేట

బీ బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలను ప్రభుత్వం చేస్తుందని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ మండిపడ్డారు. బుధవారం అచ్చంపేట మండలం సిద్దాపూర్ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను వారు సందర్శించారు. సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడారు. మన్ననూరు గిరిజన బాలికల వసతి గృహంలో కలుషితమైన నీరు, కాలము చెల్లిన వస్తువులతో చేసిన ఆహారము తీని 50 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన జరిగినప్పటికీ మిగతా వసతి గృహాలలో వసతులు సౌకర్యాలు ఎలా ఉన్నాయో అధికారులు పరిశీలన చేయడం లేదన్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా గాని వసతి గృహాలకు మినరల్ వాటర్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రతిరోజు వంటకు వినియోగిస్తున్న నిత్యవసర సరుకులు ప్యాకింగ్ తేదీలను ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని, ఇలా చేయడం ద్వారా కాలం చెల్లిన నిత్యవసర వస్తువులు గుర్తించవచ్చు అన్నారు. సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాలలో కనీస సౌకర్యాలు లక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు కావలసిన మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వసతి గృహాన్ని సందర్శించిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు జవహర్ లాల్, భాస్కర్, హరీష్, జంగయ్య, ఆంజనేయులు, రామకృష్ణ, ప్రశాంత్ ఉన్నారు.